WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 14 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 09, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

### ఇండియన్ గేమర్‌లతో మోదీ చిట్‌చాట్

సరికొత్త శకానికి నాంది పలికిన ప్రధాని మోదీ

02





02

### నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల




ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వే గాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందుకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయి. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి.

# మత పిచ్చితో... అవసరాలు తీరవ్వు



## పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు : కెసిఆర్

అయితే మోడీ లేదంటే ఈడీ ఇదే బీజేపీ నీతి

మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా

బీజేపీని నేలకేసి కొడితేనే రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు

ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి

చేవెళ్ల సభలో కేటీఆర్ విమర్శలు

**చేవెళ్ల ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం -మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్ మెడలు వంచి దళితబంధు ఇప్పిస్తా

ఇవ్వకుంటే సచివాలయం ముందు ఆందోళనకు దిగుతా

02

ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలి

ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి

చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు

## జగన్ బస్సుపై రాళ్ల దాడి

కంటికి తీవ్ర గాయం

బస్సులోనే ప్రాథమిక చికిత్స.. కొనసాగిన బస్సు యాత్ర

*విజయవాడ ఏప్రిల్ 13 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద రాళ్లదాడి జరిగింది. మేమంతా సిద్ధం యాత్రలో విజయవాడలో జగన్ మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. క్యాట్ బాల్ సాయంతో జగన్ మీద రాయి విసిరినట్లు తెలిసింది. ఈ ఘటనలో సీఎం జగన్ ఎడమ కంటికి గాయమైంది. ఘటన సమయంలో జగన్ పక్కనే ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ ఎడమ కంటికి కూడా గాయమైనట్లు తెలిసింది. ఘటన తర్వాత జగన్ బస్సులోనే ప్రాథమిక చికిత్స తీసుకున్నారు. అనంతరం బస్సుయాత్రను యధావిధిగా కొనసాగించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని* -మిగతా 2వ పేజీలో



## నేతన్నలకు పంగనామం పెట్టిన బాబు

మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్

చేనేత చెల్లెమ్మ లావణ్యకు మంగళగిరి టిక్కెట్

చేనేత కార్మికులతో ముఖాముఖిలో జగన్



*మంగళగిరి ఏప్రిల్ 13(నిఘా న్యూస్): ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98 శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబుని నిలదీయాలన్నారు. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి* -మిగతా 2వ పేజీలో

## ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత

ఇజ్రాయిల్ నౌకను సీజ్ చేసిన ఇరాన్

ఇజ్రాయిల్ నౌకలో 17 మంది భారతీయ సిబ్బంది

విడుదల కోసం ప్రయత్నిస్తున్న భారత్



**లెబనీస్ ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** ఓ వైపు హమాస్ తో పోరాడుతున్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఇరాన్ తో కూడా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజు రోజుకీ ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. దీంతో వ్యవహారం యుద్ధం దాకా చేరింది. ఇరాన్ త్వరలో ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. కాగా, ఇజ్రాయెల్ పై లెబనాన్ దాడి చేసిందనే వెలువడ్డాయి. లెబనాన్ నుంచి ఉత్తర ఇజ్రాయెల్ వైపు డజన్ల కొద్దీ రాకెట్లు ప్రయోగించ బడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. అయితే ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఈ రాకెట్లను గగనతలంలో ధ్వంసం చేసింది. దాడి గురించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మాట్లాడుతూరాకెట్ -మిగతా 2వ పేజీలో



## దుకాణంలో స్వీట్ కొన్న రాహుల్

స్టాలిన్ కోసం స్పెషల్ స్వీట్

*చెన్నై ఏప్రిల్ 13(నిఘా న్యూస్): తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఆ రాష్ట్ర* -మిగతా 2వ పేజీలో

## తిరుపతిని... గంజాయి వనంగా మార్చిన వైసిపి

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సరిదిద్దుతాం


02

తిరుపతి నాయకులతో పవన్ సమావేశం





## అభిమానిపై చేయి చేసుకున్న బాలకృష్ణ



*అమరావతి ఏప్రిల్ 13(నిఘా న్యూస్): బాలయ్య అంటే ముక్కుసూటి తత్వం బాలయ్య అంటే టెంపర్ బాలయ్య అంటే టెర్రర్ తేడా వస్తే ఆయన చేతితోనే సమాధానం చెబుతారు.. ఇది బయట ఉన్న టాక్. అయితే వాళ్లు మాత్రం ఆయన మనసు వెన్న అని చెబుతుంటారు. చిన్నపిల్లాడి మనస్థత్వం అని.. తమతో ఎంతో బాగుంటారని చెప్పడం చాలాసార్లు విన్నాం. కానీ వాళ్లు చెప్పే మాటలకు.. బాలయ్య బయట ప్రవర్తనకు పొంతన ఉండదు. ఇప్పటికే చాలాసార్లు తమ అభిమానులపై* -మిగతా 2వ పేజీలో

## ఉగ్రవాదులకు వారి భాషలోనే సమాధానం

ఇందులో ఎలాంటి నియమాలకు తావు లేదు

పొరుగుదేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుకు కృషి


విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టీకరణ



**పుణె ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పే సరైన విధానమని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు, దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు. మహారాష్ట్ర లోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన -మిగతా 2వ పేజీలో

## జగన్ పోవాలి ప్రజలు గెలవాలి

తిక్కలోడికి ఓటేస్తే రాజధాని లేకుండా చేశాడు



అమరావతే మన రాజధాని

హైదరాబాద్‌ను మించి అభివృద్ధి

ఎపిని సర్వనాశనం చేసిన దుర్మార్గుడు

పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తా

తాడికొండ ప్రజాగళం సభలో చంద్రబాబు

**గుంటూరు ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని హైదరాబాద్ ను మించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తే జగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో -మిగతా 2వ పేజీలో

## జగన్ బస్సుపై రాళ్ల దాడి

(మొదటిపేజీ తరువాయి)

వివేకానంద స్కూల్ వద్ద జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. మరోవైపు రాయి తగలడంతో సీఎం జగన్ ఎడమ కంటి కనుబొమ్మపై గాయమైంది. సిద్ధం యాత్ర కోసం ఏర్పాటు చేసుకున్న బస్సులోనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే జగన్‌కు వస్తున్న ప్రజాభిమానాన్ని ఓర్వలేకే ఆయనపై దాడి జరిగినట్లు వైసీపీ ఆరోపిస్తోంది. పూలతో పాటు జగన్ మీదకు రాయి కూడా విసిరినట్లు తెలిసింది. దుండగులు విసిరిన రాయి బలంగా తాకడంతో జగన్ ఎడమ కన్ను భాగం వాచింది. మరోవైపు విజయవాడలో మూడున్నర గంటలుగా జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర సాగుతోంది. అయితే జగన్ బస్సుయాత్రకు స్పందన లేదని టీడీపీ విమర్శిస్తోంది. దీనిపై రెండుపార్టీల మధ్య ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా వార్ నడుస్తోంది. మరోవైపు ఘటన తర్వాత బస్సు యాత్ర తిరిగి ప్రారంభమైనప్పటికీ.బస్సును కాస్త వేగంగా ముందుకు పోనిచ్చారు. అయితే ఘటనకు కారణమైన వారికి గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి

(మొదటిపేజీ తరువాయి)

దాడికి కొద్దిసేపటి ముందు ఉత్తర ఇజ్రాయెల్‌లో హెచ్చరిక సైరన్‌లు మ్రోగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాతే ఈ దాడి జరిగింది. లెబనీస్ భూభాగం నుంచి వస్తున్న సుమారు 40 లాంచీలను గుర్తించామని వాటిలో చాలా వరకు అడ్డుకున్నామని తెలిపింది. కొన్ని రాకెట్లు బహిరంగ ప్రదేశాల్లో పడిపోయాయి. ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయపడినట్లు నివేదికలు అందలేదని వెల్లడిరచింది. ఇంతకుముందు కూడా లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి ప్రవేశించిన రెండు హిజ్బుల్లా పేలుడు వైమానిక రక్షణ శ్రేణి విజయవంతంగా అడ్డగించిందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇంటర్‌సెప్టర్ నుంచి ప్రొపెల్ పడిపోయే ప్రమాదం కారణంగా రామోట్ నఫ్తాలీలో సైరన్లు మోగించారు.లెబనీస్ భూభాగం నుంచి రామోట్ నఫ్తాలీ వైపు రాకెట్ దాడులు జరిగినట్లు ముందుగా గుర్తించామని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ముప్పును తొలగించడానికి దక్షిణ లెబనాన్‌లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. క్షిపణులు మాత్రమే కాకుండా, లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించిన రెండు డ్రోన్‌లను కూడా నిలిపివేసిందని ఆయన పేర్కొన్నారు. రెండు డ్రోన్‌లు హిజ్బుల్లాకు చెందిన పేలుడు డ్రోన్‌లని తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లో రాకెట్ దాడుల తర్వాత అమెరికా మరింత అప్రమత్తమైంది. ఇరాన్ దాడి భయంతో మధ్యప్రాచ్యంలో అమెరికా అదనపు బలగాలను పంపుతున్నట్లు అమెరికా అధికారి ఒకరు తెలిపారు. అయితే అమెరికాకు గల్ఫ్ దేశాలు కొత్త సమస్యను సృష్టించాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు తమ భూభాగంలోని సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతినివ్వమని కువైట్, ఖతార్‌లు అమెరికాకు స్పష్టం చేశాయి. గల్ఫ్ దేశంలో అమెరికాకు భారీ సైనిక స్థావరం ఉంది. ఇక్కడ సుమారు 40 వేల మంది సైనికులు మోహరించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ కార్గో నౌకలో ఉన్న మొత్తం 25 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భారతీయులు ఉన్నారని మాకు తెలుసు. మేము ఇరాన్‌తో భారత్ దౌత్యమార్గాల ద్వారా టచ్‌లో ఉందని భారతీయ పౌరుల భద్రత, సంక్షేమం, ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అభిమానిపై చేయి చేసుకున్న బాలకృష్ణ

(మొదటిపేజీ తరువాయి)

చేయి చేసుకున్నారు. కొట్టడం బాలయ్యకు కొట్టించుకోవడం ఆయన ఫ్యాన్స్‌కు అలవాటు అయిపోయినట్లుంది. ఇలాంటి ఘటనలు అడపా దడపా జరుగుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి అభిమానిపై చేయిచేసుకున్నారు బాలకృష్ణ. కదిరిలో బాలకృష్ణతో సెల్ఫీ కోసం ఫ్యాన్స్ ప్రయత్నించారు. ఒక్కసారిగా గుంపుగా వచ్చి నెట్టుకోవడంతో బాలయ్య ఆగ్రహానికి గురయ్యారు. ఆగ్రహంతో అభిమానిని మోచేతితో కొట్టారు. ప్రజంట్ ఈ వీడియో నెట్టింట వైరల్ మారింది.అయితే బాలయ్య స్థాయి సెలబ్రిటీలు ఎవరు బయటకు వెళ్లినా బౌన్సర్లను పెట్టుకుంటూ ఉంటారు. ఫ్యాన్స్ ఎగబడినప్పుడు బౌన్సర్లే తొయ్యడం, నెట్టడం వంటివి చేస్తుంటారు. కానీ బాలకృష్ణ మాత్రం బౌన్సర్లను పెట్టుకోరు. తన ఫ్యాన్స్‌ను మందలించినా, వాయించినా అది తానే అయి ఉండాలని తన అభిమానులపై మరొకరు చేయి చేసుకోవడం ఆయనకు ఇష్టం ఉండదని ఓ సెలబ్రిటీ గతంలో వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం నుంచి 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర' పేరుతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. రాయలసీమలో అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఆయన భుజానికి ఎత్తుకున్నారు. ఇందుకోసం 'బాలయ్య అన్‌స్టాపబుల్' పేరుతో ప్రత్యేకంగా ఓ బస్సును రెడీ చేశారు. ఈ ఎన్నికల్లో మళ్లీ హిందూపురం నుంచి పోటీ చేస్తున్న బాలకృష్ణ ఏప్రిల్ 19న నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## ఉగ్రవాదులకు వారి భాషలోనే సమాధానం

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరుల్లోనే ముంబై దాడుల తరువాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే చేయకపోవడం వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ 26/11 ముంబై పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే, తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం అని జైశంకర్ అన్నారు. సరిహద్దులకు ఆవల మనం ఉన్నాం కదా మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు.

## దుకాణంలో స్వీట్ కొన్న రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి ఓ 'స్వీట్ గిఫ్ట్' తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం, రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కోయం బత్తూరులో స్టాలిన్‌తో కలిసి రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సభ తరువాత గత రాత్రి సింగనల్లూరు లోని ఓ మిఠాయి దుకాణానికి రాహుల్ వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ తమ సోషల్ విరీడియా ఖాతాలో పంచుకుంది. అందులో కాంగ్రెస్ నేత రోడ్డు మధ్య లోని డివైడర్‌ను దాటి దుకాణానికి వెళ్లారు. రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. ఏం కావాలి సర్, అని అడగ్గా మా బ్రదర్ స్టాలిన్ కోసం మైసూర్ పాక్ కొనాలి అని చెప్పడం వీడియోలో ఉంది. ఈ సందర్భంగా షాప్ లోని మిఠాయిలను రాహుల్ రుచి చూశారు. అనంతరం ఆ స్వీట్లను తీసుకుని స్టాలిన్ ఇంటికి వెళ్లి సీఎంకు అందించారు. ఈ వీడియోకు స్టాలిన్ సోషల్ విరీడియాలో స్పందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. నా సోదరుడు రాహుల్ గాంధీ స్వీట్ కానుకతో నా హృదయం నిండిపోయింది. జూన్ 4న ఇండియా కూటమి కూడా తప్పకుండా ఇలాంటి తీపి విజయాన్నే అందుకుంటుందని ధీమా వ్యక్త చేశారు.

### రాహుల్ గిఫ్ట్‌కు ఉద్వేగానికి లోన్కైన సీఎం స్టాలిన్

ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరఫున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రోహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.

# మత పిచ్చితో... అవసరాలు తీరవు

(మొదటిపేజీ తరువాయి)

తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయని ఆయన ప్రజలను హెచ్చరించారు. బీజేపీ చరిత్ర విరీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం



ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నా మెడ విరీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా రైతుల మోటార్లకు విరీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా విరీటర్లు పెట్టను అని చెప్పాను. నేను విరీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల విరీద భారం పడొద్దని విరీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు విరీటర్లు పెట్టండి అంటరు. విరీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు అని అన్నారు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. విరీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండిరది కొనాలని ఢల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.

# నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

**న్యూఢిల్లీ ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో–ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో –కోఆర్డినేటర్‌గా ఉన్నారు. వాట



న్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హావిరీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హావిరీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హావిరీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హావిరీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

## కాంగ్రెస్ మెడలు వంచి


# దళితబంధు ఇప్పిస్తా

### చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు

**చేవెళ్ల ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మోసపూరిత హావిరీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హావిరీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తాము ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధును ఇవ్వకుంటే లబ్ధిదారులను తీసుకొచ్చి, సెక్రటేరియట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆ నిధులు విడుదల చేపిస్తా అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్న కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఐక్యరాజ్యసమితి కొనియాడిరదన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తాము తీసుకొచ్చిన పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని, ఇక్కడికి వచ్చి పరిశీలించి అభినందించాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు హావిరీ ఇచ్చి, ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని మోసం చేసిందంటూ కేసీఆర్ మండిపడ్డారు. వారికి దళితబంధు నగదు ఇవ్వకపోతే లబ్ధిదారులను తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్షకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. ఉచిత కరెంట్, రైతు బంధు ఇవ్వకున్నా, రైతులకు బోనస్ ఇవ్వకున్నా మాకే ఓటేస్తారు అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఓటు వేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. లేకపోతే ఏం చేయకున్నా మమ్మల్ని ఎవరు ఏం అనరు అనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి వస్తుంది. తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ప్రభుత్వం విరీకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి, అందుకే విరీరు ఓటు వేసే ముందు ఆలోచించండి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. విరీకు ఇచ్చిన హావిరీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అందుకు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

# ఇండియన్ గేమర్‌లతో మోదీ చిట్‌చాట్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** భారత దేశంలోని ప్రముఖ గేమర్లతో ప్రధాని మోదీ చిట్ చాట్ నిర్వహించారు. ప్రముఖ గేమర్లు అనిమేష్ అగర్వాల్, మిథిలేష్ పాటంకర్, పాయల్ ధరే, నమన్ మాథుర్?తో పాటు అన్ను బిష్ట్ లు పాల్గొన్నారు. వీరితో కలిసి ప్రధాని మోదీ గేమ్ ఆడారు. దేశ చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో మోదీ సరికొత్త శకానికి నాంది పలికారు. యవతను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. గేమింగ్ పరిశ్రమ భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలోని ప్రముఖ గేమర్‌లతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భారతీయ పురాణాల ఆధారంగా గేమింగ్ లను రూపొందించాలని ఉదాహరణకు పంచతంత్ర కథలను కీలకంగా చేసుకుని వీటిని రూపొందిస్తే ఎలా ఉంటుందన్న అంశంపై చర్చించారు. ఇలాంటి వాటిపై భారతీయులకు అమిత విశ్వాసంతో పాటు చలాకీ తనం కూడా బోధపడుతుందని వివరించారు. ఇలా చేయడం వల్ల ఆడే వారి



సంఖ్య పెరిగి అందులో మహిళలను భాగస్వామ్యం చేయడంతో వారికి ఉపాధితో పాటు కెరియర్ ను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. భారతదేశంలో గేమర్స్ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా చర్చ జరిగింది. గేమింగ్ అనేది ఒక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అని ప్రముఖ గేమర్లు తెలిపారు. దీని వెనుక ఎంత యానిమేషన్ వర్క్ ఉంటుందో దాని గురించి మోదీకి వివరించారు. అయితే ఈ పరిశ్రమ గురించి బయట చాల మందిలో అనేక అపార్థాలు ఉన్నాయని వాటిపై మీ సమాధానం ఏంటని గేమర్లను అడిగారు మోదీ. నైపుణ్యం ఆధారిత గేమ్‌లను ఎంచుకోవడంపై కూడా స్పందించారు. అయితే మోదీ ప్రశ్నకు బదులుగా అటగాళ్ల మధ్య రెండు రకాలా తేడాలుంటాయని చెప్పారు. ఆదాయాన్ని సంపాదించుకోవడం కోసం ఆడే వారు అనేక టెన్షన్లకు, ఇబ్బందులను ఎదుర్కోవల్సి ఉంటుంది. అలాగే వ్యసనంగా మార్చుకోకుండా కేవలం సరదాగు ఆడటం వల్ల ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తవని చెప్పారు గేమర్లు. ఈ సమావేశంలో, పీఎం మోదీ వీఆర్, పీసీ, కన్సోల్, మొబైల్ గేమింగ్ వంటి వివిధ రకాల ఆటలను ఆడినట్లు తెలిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తరఫున ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఎలాంటి నియమాలను రూపొందించిందో మోదీ తెలిపారు. ఇంతేకాకుండా ఇ–స్పోర్ట్స్‌ను పర్యవేక్షించడంలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు ఎలాంటి బాధ్యతలు అప్పగించిందో కూడా ఈ చిట్ చాట్‌లో ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

## తిరుపతిని... గంజాయి వనంగా మార్చిన వైసిపి

**అమరావతి ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** తిరుమల క్షేత్ర పవిత్రతను అధికార వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, కోరి తెచ్చుకున్న అధికారులు మంటగలిపేసిన తీరు భక్తులను మనోవేదనకు గురి చేసిందని, కూటమి ప్రభుత్వంలో ఖచ్చితంగా ధర్మ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను సైతం అడ్డగోలుగా వాడుకునే కుట్రలకు అధికార పార్టీ నాయకులు తెర తీసిన విషయంపై సమగ్ర సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. తిరుపతిలో బీజేపీ నేతలతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలు అనుసరించాలని వ్యూహాలు, తిరుపతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనను కలిశారు. జనసేన పార్టీ శ్రేణులు, నాయకులకు దిశానిర్దేశర చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీ చేసిన అక్రమాలు, దౌర్జన్యాలను ఈసారి సార్వత్రిక ఎన్నికల్లోనూ చేస్తుందని.. దాన్ని మూడు పార్టీలూ సమర్థవంతంగా ఎదుర్కోవడంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఇంతకు ముందు సైతం చర్చల్లో బోగస్, దొంగ ఓట్లపై చర్చ జరిగిందన్నారు. దీనిపై కచ్చితంగా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకువెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. బూత్ స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి దొంగ ఓట్లను అడ్డుకోవడం అత్యవసరమన్నారు. ఈ విషయంలో మూడు పార్టీలు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేయాలన్నారు. తులసి వనం లాంటి తిరుపతిని గంజాయి వనం చేసేసిన వైఎస్సార్‌సీపీని సాగనంపాల్సిన సమయం వచ్చేసిందని ఇదే పరిస్థితి రాష్ట్రం అంతటా ఉందన్నారు. అరాచకాలను, అవినీతికి, గూండాయిజానికీ ప్రతివర్గం నలిగిపోయిందన్నారు. రైతులు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృద్ధులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా ప్రతి వర్గం వైఎస్సార్‌సీపీతో బాధలు పడుతోందని పారిశ్రామికవేత్తలు, వాణిజ్యవేత్తలు బెంబేలెత్తిపోయారన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమే. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలంగా ఎదుర్కోగలిగేది కూటమి పార్టీలేనని ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు.

## జగన్ పోవాలి ప్రజలు గెలవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పాల్గొని ప్రసంగించారు. వెయ్యి మంది జగన్‌లు వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదల్చలేరన్నారు. అమరావతి రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అమరావతి కోసం 29వేల మంది రైతులు 35వేల ఎకరాలు ఇచ్చారు. రాజధానికి కేంద్రం కూడా సహకరించింది. అమరావతిని కూడా హైదరాబాద్‌లా మారుద్దామని ప్రణాళికలు వేశాం. విజయవాడ, గుంటూరుతో కలిపి ఆదర్శ రాజధాని చేయాలనుకున్నాం. ప్రపంచదేశాలన్నీ అమరావతి వైపు చూడాలని ఆలోచించా. సంపద సృష్టించే కేంద్రంగా తయారు చేయాలనుకున్నా. జగన్ వచ్చాక రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారని మండిపడ్డారు. ఉపాధి కోసం యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. రాజధాని అంటే పెద్దపెద్ద భవనాలు కాదు ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడుతూ తమాషాలు చేస్తున్నారు. అమరావతిని ఎవరూ కూడా ఇక్కడి నుంచి కదల్చలేరు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తెలుగుదేశం పార్టీ సత్తా మన రాజధాని అమరావతే. విశాఖపట్నం, కర్నూలును అభివృద్ధి చేస్తాం. గోదావరి జిల్లాలు గర్జిస్తున్నాయి.. ఆ జిల్లాల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అమరావతి ప్రజల సంబరాలతో పాటు జగనాసుర వధ కూడా జరుగుతుంది. ఆ పార్టీ నేతలకు కమిషన్లు ఇవ్వలేక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయి. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను మోసం చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు చేశారా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు ఇవ్వలేదు. బడికి రంగులు వేస్తే విద్యా వ్యవస్థ మారిపోతుందా రూ.కోట్లు ఖర్చు పెట్టినా జగన్ సభలకు జనం రావడం లేదు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి పనితో పాలన ప్రారంభిస్తారు. కానీ, 10కోట్లతో కట్టిన ప్రజావేదిక కూల్చివేసి దుర్మార్గ పాలనకు తెరతీసారు. రాష్ట్రం బాగుపడాలంటే జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రజలకు వైకాపాపై కక్ష తీర్చుకునే అవకాశం వచ్చింది. నేను సీఎంగా ఉంటే పోలవరం ఈ పాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తి చేశాక నదుల అనుసంధానం చేద్దామనుకున్నా. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వస్తుంది. జూన్ 4న ఇక్కడ విజయోత్సవాలు చేసుకుందాం. నేను, పవన్, మోదీ కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తాం' అని చంద్రబాబు భరోసా కల్పించారు.

# నేతన్నలకు పంగనామం పెట్టిన బాబు

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకున్నారు. ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. అందుకు భిన్నంగా తాను నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూత నిచ్చిన ప్రభుత్వం మనదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ధి జరిగిందన్నారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హావిరీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది. 50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చె÷%--%లలెమ్మకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ధి జరిగింది. నేరుగా వారి



ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. గత చంద్రబాబు పాలనను విరీరు చూశారు. 58 నెలల కాలంలో విరీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా విరీ బిడ్డ అడుగులు వేశాడు. 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నాను. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదన్నారు. చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడు. 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోండి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం. గతంలో 98 శాతం హావిరీలను ఎగ్గొట్టారు. 2 శాతం హావిరీలను మాత్రమే నెరవేర్చారు. గత పాలనకు, మన పాలనకు తేడాను విరీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వచ్చారని విమర్శించారు. మంగళగిరిలో చేనేతలు ఎక్కువ. అందుకే ఆర్కేతో మాట్లాడి చేనేత కుటుంబానికి చెందిన నా చెల్లెమ్మ మురుగుడు లావణ్యకి టికెట్


ఇచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వైపు చంద్రబాబు ఆయన కొడుకు ఏం చేస్తున్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వాళ్లే నిలబడి కోట్లకి కోట్లు డబ్బు ఖర్చు చేస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. కుప్పంలోనూ బీసీలు ఎక్కువగా ఉన్నా అక్కడ కూడా ఇదే పరిస్థితి. తేడా గమనించమని కోరుతున్నానని సీఎం జగన్ తెలిపారు. గత పాలనకు, మన పాలనకు తేడాను విరీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వస్తున్నారని సీఎం జగన్ వివరించారు.




నాగారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

-నాగారం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):

## వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**దేవరుప్పుల, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, ధర్మపురం గ్రామ పడమటితండాకు చెందిన జాటోత్ రాములు-పోరాన్ దంపతుల కుమార్తె యాకమ్మ-యాకన్నల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు వీరన్న,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దవేరా అనిల్ కుమార్ జాటోత్ నవీన్ తోటకూరి రమేష్, ఉప్పుల ప్రకాష్,లొడంగి రాజు, బికోజి నరసింహ, ధరవాత్ రాములు జాటోత్ సంతోష్, జాటోత్ చందులాల్, నవీన్ తదితరులున్నారు.

## వైభవంగా వేణు గోపాల స్వామి విగ్రహ ప్రతిష్ట

### పూజలో పాల్గొన్న పులివర్తి వినీల్



**చంద్రగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పాకాల మండలం మొగరాల పంచాయతీ కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట,మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత అంకురార్పణం వాస్తు హోమం పర్యజ్ఞీకరణ శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, నవరత్న ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోమం,మూలమంత్రహోమాలు, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహా పూర్ణాహుతి కుంభాభిషేకం సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. దర్శనానంతరం పులివర్తి వినీల్ కు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపిలో చేరిన నేతలకు సన్మానం



**చంద్రగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక దినసరి మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న టిడిపి కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ తలారి బాలశంకర్,గాదంకి మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి,డి.ఎస్.ఎస్ అధ్యక్షుడు జింకలమిట్ట చంద్రశేఖర్ లను పాకాల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం పూలమాల వేసి శ్యాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ వంతు పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల కోసం ఇంటింటి ప్రచారం

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**హబ్సిగూడ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ గోకులే నగర్ రామంతపూర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 10 సంవత్సరాల వ్యవధిలో ప్రధానమంత్రి మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ కరోనా సమయంలో దేశ ప్రజలను రక్షించేందుకు ప్రధాని చేసిన మోడీ సాహసాన్ని ప్రజలకు వివరించినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని వివరించారు. ఉద్యమకారులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈటలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతోగెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు రాగి లతా రెడ్డి,గీతా రాణి, లక్ష్మి, మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# కాలకూట విషం చిమ్ముతున్న కూటమి

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



**విశాఖపట్నం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పేర్కొన్నారు. సిరిపురంలో గల కార్యాలయంలో ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. నెల రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయి. వైసీపీ బస్సు యాత్రలకు ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత వుండడం సాధారణం. కానీ, రాష్ట్రంలో ప్రజాదరణ ఇంకా కనిపిస్తుంది. కూటమి గతంలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదు. సి ఎం జగన్ ని విమర్శించే వారు ప్రజలకు చేసిన మేలు వుంటే చెప్పుకోవాలి. ఫ్యాన్ ఇంట్లో వుంది, జగన్ ప్రజలు గుండెల్లో వున్నారు. ప్రతిపక్ష కూటమి కాల కుట విషం కక్కుతున్న వైనం ప్రజలు గమనిస్తున్నారు. చంద్ర బాబు నాయుడు అగ్ని వాయువు అయితే జగన్ తుఫాన్ అన్నారు. చంద్ర బాబు 600 దొంగలు మాదిరిగా కూటమి సమావేశాలు జరుగుతున్నాయి అన్నారు. నమ్మకానికి సీఎం జగన్ కేర్ ఆఫ్ అడ్రెస్ అన్నారు. కూటమి హామీలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు. బద్దలు కావల్సింది తాడేపల్లి కాదు వుండవల్లిలో ఆక్రమించి కట్టిన కరకట్ట బద్దలు కావాల్సి వుంది. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తాం అంటున్న కూటమి అవసరం ప్రజలకు లేదు. పవన్ కళ్యాణ్ వలంటీర్ల మీద గతంలో అభాండాలు వేశా రు. జగన్ విజనరీ వల్లనే సచివాలయం వ్యవస్థ ను కొనసాగిస్తాం అని కూటమి చెప్పడమే వైసిపి పాలన గొప్పదని నిదర్శనం. రాష్ట్రంలో అవినీతి లేని పాలన చేస్తున్నారని కొనియాడారు. టీడీపీ హయాంలో ప్రతిపక్షాలు మెచ్చిన మంచి పనులు మచ్చుకైనా కనిపించవని ఎద్దేవా చేశారు. జగన్నాథ రథ చక్రాలు కింద గ్లాసు, సైకిల్ పగిలి పోతాయి, కమలం రెక్కలు విరిగిపోతాయని అన్నారు. రైతు రుణ మాఫీ చేయనీ, నిరుద్యోగ భృతి అందజేయని టీడీపీ ఓటమి ఖాయం. చంద్ర బాబు నాయుడు సేఫ్టి డ్రైవర్ కాదు, వరస్ట్ డ్రైవర్ అని ఎద్దేవా చేశారు. పురంధేశ్వరి బావ బిజేపీ అధ్యక్షురాలు అన్నారు. హోదా ఇవ్వని బీజేపీతో టీడీపీ, జన సేన కూటమి ఏర్పాటు హాస్యాస్పదం అన్నారు. జగన్ ను జైలుకు పంపుతారు అని పవన్ కళ్యాణ్ ట్విట్ చేయడం విడ్డూరం. చంద్ర బాబు నాయుడు లోకేష్ కూడా అవినీతి పరులనీ గతంలో మోడీ ఆరోపించినందున వారు ఎప్పుడు జైలుకి వెళతారు అని పవన్ కళ్యాణ్ మోడీ నీ ప్రశ్నించాలి అని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం అన్నారు.

# మనువాదాన్ని ఓడించి.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్



**హన్మకొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మనువాదాన్ని ఒడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. డిబిఎఫ్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమ కార్యక్రమాన్ని హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్ లో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులైన పూలే,అంబేద్కర్, జగ్ జీవన్ రామ్ ల జయంతుల మహత్సోవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చెపట్టామని చుంచు రాజేందర్ తెలిపారు. విద్య,ఉద్యోగం, ఆస్తులు,సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు. మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదె పదె ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థం చేసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు. మోడి ఇచ్చిన ఏ హామీని నేరవెర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలెందర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,జిల్లా నాయకులు పోలేపాక మల్లేషం మోరే ఐలయ్య,మంద నవీన్ రాజ్ కుమార్,కిరణ్,రాజు కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న.. సీతారామచంద్ర స్వామి కళ్యాణం



### ఘనంగా శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ రజతోత్సవాలు

**ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ ధర్మపురి కాలనీ శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17 న సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా జరగనుంది. అదే విధంగా ట్రస్ట్ రజతోత్సవాలను కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు షిరిడి సాయి సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎం. మధుకర్ రెడ్డి, ట్రస్ట్ కార్యవర్గం ప్రతినిధులు శనివారం ఉప్పల్ ధర్మపురి సాయి బాబా గుడిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు అందించారు. శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ప్రతి ఏటా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తూ వస్తోంది. శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురి సాయి బాబా ఆలయ నిర్మాణం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి కావస్తోంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సాయి బాబా గుడి రజతోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 17 శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ధర్మపురి సాయిబాబా గుడి దగ్గర నుండి బ్యాంక్ కాలనీ, ప్రశాంత్ నగర్, ఇందిరానగర్, కళ్యాణపురి, సీతారాం కాలనీ, రాఘవేంద్ర నగర్ ,అన్నపూర్ణ కాలనీ మీదగా సీతారాముల శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ప్రతి కాలనీలో పెద్ద ఎత్తున స్వాగత ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి. సురేందర్ గౌడ్, బి పరమేష్ కుమార్, పి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ పి రామారావు, ట్రెజరర్ ఎం మాణిక్ ప్రభు, జాయింట్ సెక్రెటరీ లు ఎం రత్న వేలు, టి భాస్కర్ రెడ్డి, మెంబర్స్ కె వి ఎస్ ఎల్ ఎన్ గుప్తా, కె ఎస్ ఎన్ మూర్తి, జి అనూప్ కుమార్, కే శ్రీనివాస్, డి రఘు నందన్, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన నాగారం బిఆర్ఎస్ నేతలు

### నాగారం కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప శ్రీనివాస్ రెడ్డి



**నాగారం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం నాగార లోని వివిధ వార్డుల కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. అనంతరం నాగారం మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది అమరవీరుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఒంటెద్దు పోకడలతో గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ పరిపాలనతో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొన్న ప్రజలు, నాయకులు, విసిగి బంగారు తెలంగాణ బాటలో తన వంతుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించి కాంగ్రెస్ పార్టీ ఆరు గారంటీల పథకాలను ప్రవేశపెట్టి వాటిని ఆచరణలో పెట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాగారం మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు మాజీ అధ్యక్షులకు, మాజీ వార్డు అధ్యక్షులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీలోకి నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం మున్సిపల్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బండారి రమాదేవి, మాజీ జెడ్పిటిసి మాదిరెడ్డి వెంకటరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్, మాదిరెడ్డి స్వప్న మాజీ ఎంపీపీ, అన్నం రాజు సుమిత్ర సురేష్, కౌన్సిలర్, సుర్వి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ ముద్రగనం నవనీత,మాజీ ఏం పీ టి సి మహేందర్ యాదవ్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఆదం షఫీ, కో -ఆప్షన్ మెంబర్ ఖాజ, మైనార్టీ అధ్యక్షుడు, సత్యం సాగర్, మాజీ వార్డ్ మెంబర్, మాదిరెడ్డి భూపాల్ రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ కొండల్ రెడ్డి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రవీణ్, టిఆర్ఎస్ వార్డ్ అధ్యక్షుడు మాదిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్త, దయాకర్ రెడ్డి, రామారావు, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు, రామారావు,వార్డు అధ్యక్షుడు,అభినవ్ రెడ్డి తదితరులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ హరిబాబు,ర్యాల ప్రియాంక, అనిల్ యాదవ్ పంబాల సరితా రమేష్, అశోక్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, సతీష్ గౌడ్,బి. సత్యనారాయణ యాదవ్, నల్లోల కుమార్, ఓం ప్రకాష్ గౌడ్,సోమి రెడ్డి,బాస రవి, దాసోహం చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**సైనిక్ పురి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా డివిజన్ చంద్ర పురి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుకాణాలు కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద కాలనీలలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎక్కువైంది ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి, పట్టించటంలో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని మ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డలో కార్పొరేటర్ బన్నాల పర్యటన



**చిలుకా నగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతం లోని సౌత్ ప్రశాంత్ నగర్, నార్త్ ప్రశాంత్ నగర్ లో కార్పొరేటర్ బన్నాల గీత విస్తృతంగా పర్యటించారు. అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి మంచినీటి పైప్ లైన్ కొరకు తవ్విన సిసి రోడ్లను మరమ్మతు చేయాల్సిందిగా నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయాల్సిందిగా, బెండ్ అయిన కరెంటు స్తంభాలను మార్చాల్సిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా 30 సంవత్సరాల నుంచి ఉన్న పాత మంచినీటి పైపులైను మార్చి నూతన మంచినీటి పైపులైను వేయించినందుకు మంచినీటి శాశ్వత పరిష్కారం లభించినందుకు కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే కొత్త ప్రతిపాదనలు పెట్టి సీవరేజ్ లైన్ , సిసి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, సౌత్ ప్రశాంత్ నగర్ నార్త్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్ సభ్యులు బింగి శ్రీనివాస్ బొమ్మక్ శ్రీను మైసయ్య, బొమ్మల రవి,సత్యనారాయణ, పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో గట్టుసింగారం ప్రాథమిక పాఠశాలలో భారతరత్న డా. బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ 133 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్లకొండ వేణు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశపు మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, అంబేద్కర్ ఒక వర్గానికి చెందినవారు కాదు, అందరివాడు అని,ఆయన బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన వ్యక్తి, అణగారిన భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉన్నతమైన దేశంగా తీర్చిదిద్దిన మహానుభావుడు, అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాయి ,బన్నీ,శంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

### కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక



**షాద్ నగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో శ్రామిక ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తె రాజ్యాంగాన్ని మారుస్తామని, ఆదాని అంబానిల రాజ్యాంగం కోసం మతతత్వ పార్టీలు బరితెగించి మాట్లాడటం, మరోపక్క ఎస్సీ ఎస్టీ బీసీ లను దేశ ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నంలో పరివార్ శక్తులు, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం అభ్యుదయ వాదులపై, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై ఉంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం సాయంత్రం 4 గంటలకు రైల్వే స్టేషన్ నుండి వేలాది మందితో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య యాత్ర జరుగుతుంది. ఈ యాత్ర పాలకుల వెన్నులో వణుకు పుట్టాలని, ప్రజలు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## రాజ బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం




**మేడ్చల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు, వరిబీజము, బీజకుట్టు,గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలపై వైద్యులు పరీక్షించి వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 112మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగింది. అంతరం పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 32 మందిని మెడిసిటీ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందనీ డాక్టర్ తెలిపారు. ఈ వైద్య శిభిరం కార్యక్రమంలో డాక్టర్లు స్ఫూర్తి,జిక్రా,శ్రీ పూజిత గీతిక,సాహిష్ణ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున,సత్యనారాణ లీలా తదితరులు పాల్గొన్నారు.

## నీటి వృధాను అధికట్టండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వేసవి ప్రజల దాహార్తిని తీర్చాలనే ఆలోచన చాలా గొప్పది అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని 27వ వార్డులో కాంగ్రెస్ యువనేత మంగ మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు మంగ మధు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల్లో ఉండే సేవకులు భవిష్యత్తులో నాయకులు అవుతారని అన్నారు. నీటిని అవసరం మేరకే వినియోగించాలి అని భవిష్యత్ తరాలకు నేటి సంపదను సమృద్ధిగా అందాలంటే నేటి నుంచే నీటి వృధాను అడ్డుకోవాలని సూచించారు చేయి చేయి కలిపి నీటి వృధాను అరికట్టడంలో ముందుకు సాగుదాం అని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబ్రాజుగౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య,బస్వం అప్ప,అంచరాములు,మురళీమోహన్ అప్పి, మంగ అశోక్,శుక్లవర్ధన్ రెడ్డి,నలమోనిశ్రీధర్, బుడ్డ నరసింహ మంకల శ్రీశైలం నీరటి వాసు బూర్గుల గంగాధర్, జగదీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానంలో కనీస వసతులు కరువు

### నీటి బోరు మొరాయించడంతో స్నానాలకు తిప్పలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఆఖరి మజిలీలో అన్ని అవస్థలే గ్రామంలో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే దహనం లేదా ఖననం చేసేందుకు శ్మశాన వాటికలో ఎలాంటి సౌకర్యాలు లేవని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధం గూడ ఒకటవ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకు మాత్రమే కార్పొరేషన్ అని గొప్పలు చెప్పుకోవడానికే తప్ప శ్మశాన వాటికలో ఎలాంటి సౌకర్యాలు లేవని వాపోతున్నారు. నీటి బోరు మోరాయించడంతో స్నానాలు చేయడానికి మహిళలు అవస్థలు పడుతున్నారని, విద్యుత్ సరఫరా సైతం లేదన్నారు. అలాగే వెయిటింగ్ హాలు లేకపోవడంతో దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు ఎర్రటి ఎండలోనే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని అలాగే శ్మశాన వాటిక స్థలం సర్వే చేయించి చుట్టూ ప్రహారి నిర్మించాలని అన్నారు. ప్రహారీ లేక పోవడంతో కబ్జాకు గురయ్యే ఆస్కారం ఉందని అన్నారు. తక్షణమే ఆయా శాఖల అధికారులు స్పందించి శ్మశాన వాటికలో అన్ని సౌకర్యాలను కల్పించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సంగీత చంద్రశేఖర్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. రంగపూజ, శ్రీ విఘ్నారాజం భజే, రామ పట్టాభిషేక శబ్దం జతిస్వరం, అన్నమాచార్య కీర్తనలు మాధవ మామవ శివాష్టకం మొదలైన అంశాలను అంచల్, రేష్మి తన్వి, దీక్ష, భావి, అనేక, కీర్తన, శ్రీమయి, సుజల, అనన్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగంపై సంగీత చంద్రశేఖర్, గాత్రం శ్వేత, మృదంగం పై రేణుక ప్రసాద్, వయోలిన్ పై చందర్ రావు, వేణువుపై ప్రమోద్ సహకరించారు. కళాకారులందరిని సత్కరించారు.

## సెయింట్ పాట్రిక్స్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**రావులపాలెం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో సెయింట్ పాట్రిక్స్ అకాడమీలో ఘనంగా యూ.కే.జీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్టరీ బజార్ అధినేత డాక్టర్ జి.వెంకట్ రెడ్డి హాజరైనారు. ప్రిన్సిపల్ బ్రదర్ సాలమన్ రాజరాజన్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ఫెలిక్స్ అరుణ్, స్పోర్ట్స్ సెక్రటరీ బ్రదర్ ఫెలిక్స్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉన్నత విద్యకు మొదటి మెట్టు కిండర్ గార్డెన్. యూకేజీ క్లాసులు ముగించుకొని ప్రాథమిక విద్యలోనికి ప్రవేశించడానికి గాను ప్రిన్సిపల్ బ్రదర్స్ సాలమన్ రాజరాజన్ విద్యార్థులందరిని గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ ముద్దు మాటలతో వారి అనుభవాలను పంచుకున్నారు. అతి గారాభం వలన పిల్లలు చెడిపోతారని. క్రమశిక్షణతో గారాభం చేస్తేనే పిల్లలు అభివృద్ధిలోకి వస్తారని తల్లిదండ్రులను ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జి.వెంకట్ రెడ్డి ప్రసంగించారు.

# వైసీపీలో చేరిన సిద్ధి వినాయక సంఘం సభ్యులు



**కోనసీమ కొత్తపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి అన్ని వర్గాల వారికి కులం, మతం, రాజకీయ పార్టీలు తేడాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే రానున్న ఎన్నికలలో మళ్ళీ గెలుపు జెండా ఎగురవేసి అధికారం చేపట్టనుందని, జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, కొత్తపేటలో ఎమ్మెల్యేగా జగ్గిరెడ్డినే గెలిపించు కుంటామని, కొత్తపేట శివారు ఏనుగుల మహల్ ప్రాంతం సిద్ధి వినాయక గౌడ సంఘం సభ్యులు మొత్తం ఎంపీపీ మార్గాన గంగాధర్, రాష్ట్ర గౌడ్ సంఘ నాయకులు మట్టా వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరినీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చేబ్రోలు వెంకట గోపాలం పరమట రాజు మట్టా అంజిబాబు పరమట విఘ్నేశ్వరరావు, పరమట గణేష్,అయినం గణేష్,అయినం రాంబాబు, జాన దేవానందం,జాన రాజా,పరమట సూర్యనారాయణ,పరమట సత్యనారాయణ, కోమలి వెంకన్న,కోట కృష్ణ,మట్టా గోవింద్, మట్టా సూర్యనారాయణ,అయినం వీరరాఘవులు, మట్టా నాగేశ్వరరావు,దాసరి శ్రీను,దాసరి రాముడు, దాసరి సతీష్,పరమట లక్ష్మీ గణపతి,మట్టా అవినాష్ గౌడ్,మట్టా దుర్గామహేష్ గౌడ్,పరమట ఆదిత్య గౌడ్,అయినం శ్రీను,చేబ్రోలు నాగ సతీష్, చేబ్రోలు సత్యనారాయణ మట్టా నాగలక్ష్మి అయినం దేవి అయినం లక్ష్మి అయినం అఖిల జ్యోతి స్వరూప, అయినం వరలక్ష్మి,పరమట మంగా దేవి, పరమట రత్నకుమారి,పరమట వరలక్ష్మి,పరమట ఆదిలక్ష్మి,పరమట లక్ష్మి,కొండేటి సింహాచలం, చేబ్రోలు వరలక్ష్మి,మట్టా రామలక్ష్మి,పరమట కనకరత్నం,చేబ్రోలు వెంకటలక్ష్మి,పరమట భార్గవి, మట్టా దేవి,మట్టా శిరీష,కోమలి కృష్ణవేణి,మట్టా లక్ష్మీ, మట్టా వరలక్ష్మి,రేలంగి సత్యవతి, పరమట కీర్తి, కోట అన్నవరం,జాన సూరమ్మ తదితరులు ఉన్నారు.

# కొండపాక కాంగ్రెస్ అధ్యక్షునిగా వెంకటేష్



**సిద్దిపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొయ్యడ వెంకటేష్ ను నియమించినట్లు లింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బాధ్యతలకు నియమించి ఉత్తర్వులు జారీచేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకుపోతానని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన నీలం మదన్నకు మంచి ఫలితాన్ని చేవిదంగా ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ విజయాన్ని బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటి మాజీ వైస్ చెర్మన్ మంచాల చిన్న,శ్రీనివాస్ కొండపాక మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు బి.పర్శరాములు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోమ్ము మల్లికార్జున్,పి ఎ సి ఎస్ డైరెక్టర్లు డి.మల్లేశం, కె.సాలయ్య కోఆర్డినేటర్ పంజా చిరంజీవి,దుద్దెడ గ్రామ అధ్యక్షుడు అఖిల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోయ్యేడా వెంకటేశం,అరే బాస్కర్ దొమ్మట లక్ష్మారెడ్డి, గజవెల్లి సుదర్శన్ బి. వెంకటరమణ, గెట్ ఐలయ్య, దోమల ఐలయ్య, అరెపల్లి భాస్కర్, పబ్బోజు రాజయ్య, మిద్దె సురి మిద్దె భాను, మగ్దుం బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్ఛాపురంలో.. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

### ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.ఇమ్మన్యుయల్ రాజు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.ఇమ్మన్యుయల్ రాజు ఇచ్ఛాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్ఛాపురం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేకదృష్టి సారించామని, అందులో భాగంగా అధికశబ్దంతో నడుపుతున్న ద్విచక్ర వాహనాలను పట్టుకొని వాటికున్న సైలెన్సర్లను తొలగించామని అన్నారు. పట్టణంలో ఆకతాయిల పోకిరిచేష్టలు ఎక్కువయ్యాయని, మైనర్ బాలలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి ఇష్టారాజ్యంగా వాహనాలు నడపటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకపై మైనర్ బాలలకు వాహనాలు ఇస్తే వాహనదారునిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విధిగా హెల్మెంట్ ధరించాలని, అనుకోకుండా ప్రమాదం జరిగితే హెల్మెంట్ వాడకం వలన ప్రాణపాయం నుంచి ఎలా తప్పించుకోవొచ్చు వివరించారు. తమ వివాహది శుభ కార్యాలలో తమ ఆహ్లాదం కొరకు అధిక ధ్వనితో వుండే డీజే లాంటివి వాడటం వలన వృద్ధులు చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇకపై డీజే లాంటివి వాడేందుకు డీస్పీ అనుమతి తప్పనిసరి అని సూచించారు. పట్టణంలో ద్విచక్ర వాహన చోరీలు ఎక్కువయ్యాయని మార్కెటింగ్ వచ్చే వాహనాలకు విధిగా హేండిల్ లాక్ వెయ్యాలని, పోలీస్ రైడింగ్ ఒక్క రోజులోనే 40పైగా వాహనాలు పట్టుకున్నామని, ఇకపై తాళాలు వెయ్యకుండా పట్టుబడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలు దుకాణాలు ముందు వాహనాలు నిలుపడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, నో పార్కింగ్ స్థలాల్లో వాహనాలు నిలిపితే చలానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రజలు తమకు సహకరించి, ఇచ్ఛాపురంలో ట్రాఫిక్ నియంత్రణకు సహకరించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఈటలను గెలిపించాలని ఇంటింటికి బొట్టు కార్యక్రమం



**రామంతపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం శనివారం రామంతపూర్ డివిజన్లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రామంతపూర్, వివేక్ నగర్ లో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఈటల రాజేందర్ ను గెలిపించాలని బిజెపి మహిళా నాయకురాలు బొట్టు పెట్టి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈటల రాజేందర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగ గౌడ్, అరుణ, వీణ, బండి పద్మ, ప్రేమలత, శీలం సుధారాణి తదితర మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**శంషాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ఆవరణంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాడపారాధన శ్రీ మన్యాసుస్తా హోమం స్వామివారికి అభిషేకము నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, పరకాల మాజీ ఏమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి,బిజెపి రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్,ఆర్.గణేష్ గుప్తా,కోలన్ మహేందర్ రెడ్డి,జడ్పీటీసీ తన్వీరాజు,శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు, పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. అంతకు ముందు వీరందరికీ ఘన స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. ఈ కార్యక్రమంలో ఎలాగని నాగేష్ గౌడ్,మెండే కుమార్ యాదవ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ప్రత్యర్థులైన జేడి, సత్యా రెడ్డి కరచాలనం



**విశాఖపట్నం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** దేశం లో ఎన్నికల వేడి ఎండ వేడి కన్న ఎక్కువగా ఉన్న వేళలో అభ్యర్థులు వారి గెలుపు కోసం వాడ వాడ లా ప్రచారం సాగిస్తున్న వేళలో ఇద్దరు మిత్రులు ఒకే చోట కలిశారు. ఇద్దరు వేరు వేరు పార్టీలలో ఉన్న ప్రజా సర్వే లక్ష్యంగా ముందు వెళ్లిన జై భారత్ పార్టీ ఏం ఎల్ ఏ అభ్యర్థి వి వి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పి సత్యా రెడ్డి కలిసి ఆలింగనం చేసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## కారేపల్లిలో వాహన తనిఖీలు



**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో పార్లమెంట్ ఎన్నికల రిజిస్టర్ అధికారులు నిర్వహించిన చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమం కొనసాగుతుంది. కారేపల్లి, కామేపల్లి మండలాలు కలిపి కారేపల్లి క్రాస్ రోడ్డులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది, ఎన్నికల అధికారులు ఖమ్మం ఇల్లెందు ప్రధాన రహదారిలో ప్రయాణించే వాహనాలను తనిఖీ చేశారు.

## కానిస్టేబుల్ పై దాడి నిందితుడి అరెస్ట్



**సైదాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** సైదాబాద్ పి ఎస్ పరిధిలో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ పై దాడి జరిగింది. సంతోష్ నగర్ కి చెందిన కృష్ణ దొర మలక్ పేట్ పి ఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. డ్యూటీలో ఉన్న ఆయనకు మధుర నగర్ కాలనీలో రహదారిపై తండ్రి కొడుకులు కోటప్ప, వరుణ్ గొడవ పడుతున్నారని సమాచారం అందడంతో, అక్కడికి చేరుకున్న ఆయనపై వరుణ్ ఆయన పై దాడి చేసి పారిపోయాడు. ఎట్టకేలకు వరుణ్ ని అరెస్ట్ చేశారు...

## రామగుండం ఏరియా -1 లో క్వార్టర్ కౌన్సిలింగ్



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రామగుండం ఏరియా -1 లోని శివాజీ నగర్, హానుమాన్ నగర్, గాంధి నగర్ లలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్సీఓఏ క్లబ్ లో క్వార్టర్స్ అలాట్ మెంట్ కోసం శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ రోడ్డు వెడల్పు కింద పోతున్న పలు క్వార్టర్లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సిలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్లను కేటాయించారు. క్వార్టర్ కౌన్సిలింగ్ లో సెక్టార్ 1 క్వార్టర్స్ నివాసులకు క్వార్టర్ లను కేటాయించటం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా హౌజ్ అలాట్ మెంట్ కమిటి అధికారుల సమక్షం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌజ్ అలాట్ మెంట్ కమిటి యస్.ఒ.టు జియం రాంమోహన్, పర్సనల్ ఏజియం సి.హెచ్. లక్ష్మినారాయణ, ఏ.ఐ.టి.యు.సి జిడికే 2 ఫిట్ సెక్రటరి పర్లపల్లి రామస్వామి, సీనియర్ పిఒ హనుమంత రావు, వూట్ల దేవా చారి, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పడవ, వలలను దహనం చేసిన దుండగులు



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** గోదావరిఖని గోదావరి నది వద్ద మేడిపల్లి శివారులో జంగాలపల్లికి చెందిన మత్స్యకారులకు చెందిన పడవను ఈ నెల 11న తెల్ల వారు జాముక గుర్తు తెలియని దుండగులు దహనం చేయడాన్ని పీఎం మత్స్యగంధి యోజన మల్టీ పర్పస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సుల్వ పద్మ తీవ్రంగా ఖండించారు. చేపల వృత్తినే జీవనాధారంగా బ్రతుకుతున్న దాదాపు 20 కుటుంబాలకు చెందిన చేపల వలలు, పడవను గుర్తు తెలియని దుండగులు దహనం చేయడంతో వారు బ్రతుకులు రోడ్డున పడ్డాయని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు, పోలీసులు సంబంధిత దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని అండగా నిలవాలని ఆమె కోరారు.

## మన్యంలో బొడ్రాయి ప్రతిష్ఠ



**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని మున్యతండాలో ఈనెల 14న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హెూమంలో గిరిప్రసాద్, లలిత, వీరన్న, హేమ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు శతాధిక ప్రతిష్ఠాపక సిద్ధాంతి చేత జరుగుతున్నాయి.

## చేవెళ్ల సభకు తరలిన గులాబీ దండు




**బాలాపూర్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** చేవెళ్ళలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల శంఖారావం ఛలో చేవెళ్ల సభకు మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ ఎప్పుడూ బీఆర్ఎస్ దే నని ఈ ఎన్నికలలో కూడా పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయిందని అన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించుకొని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని అన్నారు.

## 24న వైసిపి అభ్యర్థి నామినేషన్



**భీమిలి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు భీమిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం అయిన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలే తనని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వ హయాంలో పరిపాలనా వికేంద్రీకరణ జరిగిందని వివరించారు.

## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వలిగొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి సోషల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ లో ఫుడ్ పాయిజన్ అయి ఎరియా హాస్పిటల్ లో వున్న బాలురుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందియ్యాలని డాక్టర్లను ఆదేశించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అదేవిదంగా ఇలాంటివి పునరావృతం కావోద్దని హాస్టల్ సిబ్బందికి టీచర్లను ఆదేశించారు.

# ప్రాణాలు మింగిన బిఆర్ఎస్ అత్యుత్సాహం

### చీమలపాడు ఘటనలో బాధితులకు పునరావాస మేదీ. ?

**కారేపల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** కారేపల్లి, చీమటపాడు సిలిండర్ పేలుడు ఘటనకు జరిగి సంవత్సరం కావస్తున్నది. ఆ సంఘటన గుర్తు తెచ్చుకుంటే పెద్దోళ్ల అర్భాటానికి పేరిళ్లలో పీనుగులెల్లాయి. నాయకుల మెప్పుకోసం అనుచరుల అత్యుత్సాహం నలుగురు అభాగ్యులను పొట్టనబెట్టుకుంది. ఎగిసిన మంటలు భారీ పేలుళ్ల తెగివడ్డ కాళ్లు, చేతులు చెల్లా వెదురుగా మాంనవు ముద్దలు వెరసి, చిగురుటాకుల్లా వణికి పోయింది అసలు జరుగుతుందో తెలిసేలోపే బడుగుల బతుకులు బుగ్గయి పోయాయి. గ్యాస్ పేలుడు విస్ఫోటనానికి భీతావహ పరిస్థితులు నెలకొనగా తేరుకునేలోపే రక్తపు మడుగుల నదుమ తెగివడ్డ అవయవాలలో ఏడుగురు క్షతగాత్రులయ్యారు. ఘటనా స్థలంలో ఒకరు ఖమ్మం ఆస్పత్రిలో మరోకరు పోరాటంలో కుటుంబాలు మారిన కుటుంబ పోషణ హైదరాబాద్ తరలిస్తుండగా మరో ఇద్దరు మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఇంత తీవ్రంగా సంఘటన జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించడంలో ఆనాటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పర్వత విమర్శలు వస్తున్న క్రమంలో మృతి చెందిన కుటుంబాలను కొంత ఆర్థిక సహాయం అందించిన తీవ్ర గాయాల పాలైన కుటుంబాలను పూర్తిగా విస్మరించింది. గాయాల పాలైన కుటుంబాలకు పునరావాసం



చూపెట్టాల్సిన గత ప్రభుత్వం తమకు తమకు ఎందుకులే చీమలపాడు. ఘటనకు బాధ్యులైన బిఆర్ఎస్ కారణంగా నేడు ఆ కుటుంబాల పరిస్థితి హృదయ విధారకంగా మారింది. అప్పటి ప్రభుత్వం పాలైన కుటుంబానికి ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయి ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిక సంఘటనలో నలుగురు మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైన సంఘటన విధితమే. వాస్తవానికి ఈ ఘటనకు పూర్తి బాధ్యత బిఆర్ఎస్ పార్టీ దేనని స్పష్టంగా అర్థం అవుతున్నా పట్టనట్లు మృతుల కుటుంబాలకు కొంత పరిహారం పోయిన బాధితులను విస్మరించడం విచారకరం ఆ ఘటనలో వెంకటయ్య తండాకు చెందిన అంగోత్ కుమార్ ఒక కాలు తోలగించగా రేలకాయలపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన భాస్కర్ కాలు తొలగించడం జరిగింది. రెండు కుటుంబాల పోషణ భారం అంతా అవయవాలు, పోగొట్టుకున్న బాధితులే కావడంతో భార్యా పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది.ఇటీవల వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తవిసిబోడు గ్రామానికి విచ్చేసినప్పుడు బాధిత తేజావత్ భాస్కర్ కుటుంబం తమకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయాలని ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు కుటుంబం పోషణ భారంగా మారిందని ప్రభుత్వ సహాయ సహకారాలపైనే తాము పూర్తిగా ఆధారపడి ఉన్నామని ముందు బోరున విలపించారు. సాధ్యమైనంతవరకు పింఛన్ ఏర్పాటుతో పాటు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గాయాల సమయంలో ఇరువురు అసుపత్రులలో వైద్యం పొందిన విషయం విధితమే కాగా కృత్రిమ కాలు ఏర్పాటుకు ఆసుపత్రులలో బిల్లు చెల్లించలేదని కారణంగా వారికి కృత్రిమ కాళ్లు ఇవ్వకపోవడం బాధితులకు, ఇబ్బందికరంగా మారింది ఇప్పటికైనా జరిగిన సంఘటనలో గాయాలపాలై కాళ్లు తొలగించిన బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించడంతో పాటు కృత్రిమ అవయవాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఎవరైనా బాధితులకు ఆర్థిక సహాయం అందించే క్రమంలో కృతిమ కాలు కోసం ఈ ఫోన్ నెంబరు 7729042096కు ఫోన్ పే గూగుల్ పే చేయగలరని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ సమక్షంలో హస్తం గూటికి చేరిన పులిమామిడి



**సంగారెడ్డి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఎంపి ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో బిజెపి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు. అనంతరం దీపాదాస్ మున్షీతో భేటీ అయ్యారు. అంతకు ముందు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిశారు. కొద్దిసేపు ఆమె పార్టీ వ్యవహారాలపై నీలం మధు, పులి మామిడి రాజుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పులి మామిడి రాజుకు దీపాదాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి మామిడి రాజు ఈ ఎంపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఆ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ మెదక్ గడ్డ కాంగ్రెస్ కు పూర్వ వైభవం రావడం ఖాయమని తెలిపారు.బిసి అభ్యర్థికి సంపూర్ణ మెజార్టీని అందివ్వ నున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందనుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగి పోయే నావ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నల్ల సాయి కిరణ్, సోమశంకర్ పిట్టల రమేష్, వై ప్రభాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వారానికి ఒక్కరోజు అందుబాటులో ఉంటాను

- పాలేరుకు ఇద్దరు పీఏలు, సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- పాలేరు నా సొంతిల్లు కంటికి రెప్పలా కాపాడుకుంటాను
- పాలేరు నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పాలేరు నా సొంతిల్లు కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా.ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం,నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.పాలేరు ప్రజల ఆశీస్సులు దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయినా నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది.ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను అన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు



**ధర్మపురి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలోని స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రోగులకు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభిమానులు, ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజేశం, మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్,జిల్లా నాయకులు రూప్ల నాయక్, ఓరెం చిరంజీవి,ఒడ్నాల శంకరయ్య,దేవి లావణ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ క్రికెటర్లకు ప్రోత్సాహం

### ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్ రెడ్డి



**విశాఖపట్నం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను వెలుగులోకి తెస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా త్వరలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి మెగా స్కూల్ క్రికెట్ లీగ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఆంధ్ర మాజీ క్రికెటర్స్ రీయూనియన్ 14వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం పలువురు మాజీ క్రికెటర్లు మ్యాచ్ ఆడారు. అనంతరం ఆంధ్ర మాజీ క్రికెటర్స్ రీయూనియన్ ఆధ్వర్యంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డిని సన్మానించారు. ఏసీఏ అధ్యక్షులు పి.శరత్‌చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని మరువలేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మాజీ క్రికెటర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.ఎ.హుస్సేన్, జి.మోహన్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ క్రికెటర్లు పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రమాదకరంగా పామాయిల్ గెలలు




**దమ్మపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అధికారుల ఉదాసీనతతో పామాయిల్ గెలలతో వెళ్తున్న ట్రాక్టర్లు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ట్రాక్టర్ ట్రాక్ పరిమితికి మించి గెలలు లోడ్ చేస్తూ ఆపై మితిమీరిన వేగంతో కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు వాహనాలను నడిపిస్తున్నారు ఈ క్రమంలో ట్రాక్టర్ ట్రాక్ నందు పామాయిల్ గెలలు అదుపుతప్పి రోడ్డుపై పడుతూ మిగిలిన వాహనదారుల ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా మందలపల్లి జాతీయ రహదారిపై పామాయిల్ గెలలు రోడ్డుపై ప్రమాదకారంగా పడి కనిపించాయి.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



**కోదాడ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** విద్యుత్ అంతరానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కీర్తి రెడ్డి కోరారు. శనివారం విలేఖర్లతో వారు మాట్లాడుతూ 33/11 సబ్ స్టేషన్ వచ్చే 33 కెవి లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు నలిగివేత మరమ్మతులలో భాగంగా గూండ్రియాలా, మంగలి తండా, కొత్తగూడెం.గ్రామంలో విద్యుత్ సరఫరా ఫీడర్ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.గృహ విద్యుత్ వినియోగదారులు,రైతులు,వ్యాపారస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# కార్యకర్తలను విస్మరించిన కేంద్ర మంత్రి

### దత్తాత్రేయను ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలను ఆదుకోవాలని విజ్ఞప్తి

**అంబర్ పేట్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఏ రాజకీయ పార్టీ తరపునైనా ఎన్నికైన శాసనసభ్యులు(ఎమ్మెల్యే), పార్లమెంట్ సభ్యులు(ఎంపి) తమకోసం కష్టపడి పనిచేసి తమ విజయానికి సహకరించిన క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలను మరవకుండా ఆదుకోవడం ధర్మం. దశాబ్దాలుగా ఆయా పార్టీలలో క్రియాశీలంగా పనిచేస్తూ చాలామంది నాయకులు, కార్యకర్తలు అనారోగ్యం బారిన పడటం, ఆర్థిక ఇబ్బందులకు గురవడం పరిపాటి. అలాగే వయసు పైబడి కొందరు మరణించడం జరుగుతుంది. ఇలాంటి ఆపద సమయంలో తమకోసం జీవితాంతం పనిచేసిన పార్టీ నాయకులను,కార్యకర్తలను ఆ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, ఎంపీలువారికి చేతనైన సహాయం చేయడం, ఆర్థికంగా ఆదుకోవడం కర్తవ్యం. అయితే పార్టీ జెండా మోసి పార్టీ బలోపేతానికి కృషిచేసి, అభ్యర్థుల విజయానికి పాటుపడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టకాలంలో ఉన్నప్పుడు కొంతమంది ప్రజా ప్రతినిధులువారినిపూర్తిగావిస్మరిస్తున్నారని,వారిని ఆదుకోవడానికిముందు కు రావడంలేదనే ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.సదరు ప్రజాప్రతినిధులు కష్ట కాలంలో తమకు సహాయం చేయకపోవడం, ఆర్థికంగా ఆదుకోక పోవడం ఆయా పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. ఈ క్రమంలోనే సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వయసు పైబడిన మృత్యువాత పడిన తమ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆదుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతూ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు చనిపోయిన నాయకుల కార్యకర్తల కుటుంబాలకు తోచిన సహాయం అందించడానికి ఆయన ముందుకు రావడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. తమ పార్టీ నాయకుడు కార్యకర్త చనిపోయినప్పుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శిస్తున్న ఎంపీ వారిని ఆర్థికంగా మాత్రం ఆదుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన ప్రస్తుత గవర్నర్ బండారు దత్తాత్రేయ వయసు పైబడి మృతి చెందిన నాయకులు, కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యం బారిన పడిన పార్టీ నాయకులు కార్యకర్తలకు తనకు తోచిన రీతిలో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటున్నట్లు తెలిసింది. కానీ అదే స్థానం నుంచి ఎంపిక ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో ప్రస్తుతం సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీలో ఉన్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు సైతం ఎంపీ తీరును బహిరంగంగా విమర్శిస్తున్నారు. ప్రధానంగా అంబర్ పేట్ ఖాద్రి బాగ్ కు చెందిన మహమ్మద్ ఖాజా గత 40 ఏళ్లుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నారు. అయితే మమ్మద్ ఖాజా రజియా సుల్తానా దంపతుల ఇద్దరు కుమార్తెలు ఫర్హా సుల్తానా, సబా సుల్తానాలకు పుట్టినప్పటినుండి మెదడు చిన్నగా ఉండి, శారీరకంగా మానసికంగా వికలాంగులుగా మారారు. తల్లిదండ్రులు ఎంతమంది వైద్యులకు చూపించిన ఫలితం లేకుండా పోయింది. టైలరింగ్ చేసి పార్టీ కోసం పని చేసే తండ్రి



మహమ్మద్ ఖాజా తన పిల్లలకు ఖరీదైన వైద్యం చేయించలేక ఇద్దరు కూతుళ్లను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాడు. ప్రస్తుతం 24 ఏళ్ల వయసు ఉన్న ఫర్హా సుల్తానా, సబా సుల్తానాలు మాట్లాడలేని, నడవలేని, కనీసం తమ చేతులతో తినలేని హృదయ విధారకమైన పరిస్థితిలో జీవితాన్ని వెల్లదీస్తున్నారు. పెళ్లీడుకొచ్చిన తమ ఇద్దరు ఆడపిల్లలు తమ కనుల ముందే దయనీయాస్థితిలో కొట్టుమిట్టాడటం మహ్మద్ ఖాజా దంపతులను తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తుంది. అయితే పార్టీ సీనియర్ నాయకుడు మమ్మద్ ఖాజా ఇద్దరు పిల్లల పరిస్థితి పై ఎంపీ కిషన్ రెడ్డికి సమాచారం ఉన్నా వారిని వైద్యపరంగా ఆర్థికపరంగా ఆదుకోవడానికి ముందుకు రాలేదని ఫర్హా సుల్తానా, సబా సుల్తానాల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బతికినంత కాలం భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడి పని చేసిన పార్టీ సీనియర్ నాయకులు గోల్నాక అశోక నగర్ కు చెందిన మహమ్మద్ సర్దార్, బాగ్ అంబర్ పేట్ మల్లికార్జున్ నగర్ కు చెందిన శాంతమ్మలు మరణించిన వారి కుటుంబాలను ఎంపీ ఎలాంటి సహాయాన్ని అందించలేదని తెలిసింది. అయితే దివంగత శాంతమ్మ కుటుంబానికి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తనకు తోచిన రీతిలో ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా నల్లకుంట డివిజన్ తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన బిజెపి మహిళా నాయకులు శ్యామల, భారతమ్మలు కోవిడ్ సమయంలో మృతి చెందిన, కనీసం ఎంపీ ఇప్పటివరకు వారి కుటుంబాలను పరామర్శించలేదనే ఆరోపణలు ఉన్నాయి.

# నాన్నకు చెప్పకుండా.. ఇంట్లోంచి పారిపోయాను

- నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి
- నాకు చదువుకోవాలనే కోరిక ఉన్నా చదవలేక పోయాను
- కార్యకర్తల సమావేశంలో నామ పాత స్మృతులు

**ముదిగొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** తనకు బాగా చదువుకోవాలని కోరిక ఉన్నా చదవలేక పోయానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆవేదనగా చెప్పారు. అందుకే తాను చదువుకోలేక పోయినా, ఇప్పటి తరం పిల్లలు ఆర్థిక సమస్యల వల్ల వారి చదువు ఆగిపోవద్దనే ఉన్నతాశయంతో తాను ఎందరో విద్యార్థుల చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తున్నానని నామ పేర్కొన్నారు. శనివారం మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నామ పాల్గొని ప్రసంగించారు. నామ పార్లమెంటు గ్రంథాలయం ఛైర్మన్ గా దాన్ని బాగా తీర్చిదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతులతో కూడిన పుస్తకాలను రప్పించి పార్లమెంటు లైబ్రరీలో అందుబాటులో ఉంచారని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. తాము నామ ఆహ్వానం మేర ఢిల్లీ వెళ్లి నామ గారు పార్లమెంటు లైబ్రరీని అభివృద్ధి చేసిన వైనాన్ని తాము స్వయంగా చూశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. నేను గొడ్లకు పోవాల్సి వచ్చింది. "నేను డిగ్రీ డిస్ కంటిన్యూ చేశాను, డిగ్రీ చేయలే ఇంటర్ మీడియెట్ పాసయ్యాను. అంతే మా నాన్న చెప్పిండు మా నాన్న రైతు. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, ఒకరు గొడ్ల జీతగాడు ఉంటాడు ప్రతీ సంవత్సరం 8వతరగతి పాసైనప్పుడు నాకు 19 సంవత్సరాలే. బాలశిక్ష కూడా చదివినా, రెండు సంవత్సరాలు రెండేసి తరగతులు పాసయ్యాను. తర్వాత 5వ సంవత్సరం తీసుకుపోయి గవర్నమెంట్ స్కూలులో వేసిండ్రు నా ఖర్మ కాలి ఆ సంవత్సరం గొడ్ల జీతగాడు దొరకలా. నీవు గొడ్లకు పోవాల్సిందే అని మా నాన్న చెప్పిండు.,అంతే నాన్న వాక్కు వేదవాక్కు. వయసు 13 సంవత్సరాలు 20, 25 ఎకరాల భూమి ఉంది కాని గొడ్ల జీతగాడు దొరకలా గొడ్లకాడికి



వెళ్లాను. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, మధ్యతరగతి కుటుంబం ఇబ్బందేమీ లేదు కానీ గొడ్లకు వెళ్లడం మొదలు పెట్టినా బీడు భూములు అక్కడ చేసేదేమీ లేదు.ఒక రోజు ఆలోచించి 11 సంవత్సరాలకే ఇంట్లో నాన్నకు చెప్పకుండా ఇంట్లో నుంచి పారిపోయాను. చదవాలని కోరిక ఉన్నా చదవలేక పోయినా అదొక చరిత్ర.అలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగాను. నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి" అని నామ నాగేశ్వరరావు వివరించారు. రైతుబంధు 15వేల రూపాయలు ఇచ్చి ఓటు అడుగు అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నామ కార్యకర్తలకు సూచించారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం అడగండి గ్యారంటీల మీద అడగండి ఏ బూత్ ఆ బూత్ బూత్ కమిటీ, గ్రామ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి గ్యారంటీలను అమలు చేయలేదని సర్కారు గురించి వివరించి చెప్పాలని నామ నాగేశ్వరరావు ఉద్వేగంగా కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి పోరాడి జాతీయ రహదారులను నిర్మించానని నామ పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, అనంతరెడ్డి, ఎర్ర వెంకన్న, తోట ధర్మ, కొమ్మూరి స్వాతి, వీరారెడ్డి, భిక్షం, కోడే బాబు, పర్సా సీతారామయ్య, పంది శ్రీను, రాజా సహ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత

### రామగుండం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నగరాన్ని సమస్యారహితంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య పర్యవేక్షకులు సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ చింతల శ్రీకాంత్ కోరారు. శనివారం ఉదయం పారిశుధ్య పర్యవేక్షకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ చేయడంతో పాటు ప్లాస్టిక్ నిషేధం అమలు, కుక్కల బెడద, నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలు, వీధి దీపాలు, అక్రమ నిర్మాణాలు తదితర సమస్యలు డివిజన్ లో గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరింపజేయడంలో పారిశుధ్య పర్యవేక్షకులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు,పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున్ నగర్ లోని పెద్ద కాలువలో కొనసాగుతున్న పూడిక తొలగింపు పనులను, కోదండ రామాలయంలో మట్టి లెవెలింగ్ పనులను కమీషనర్ పరిశీలించారు.

## ఊట్కూర్ కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

### కార్యకర్తలను చేతులెత్తి మొక్కిన కాంగ్రెస్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి





**నారాయణపేట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వంశీ చంద్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీకు చెందిన మాజీ వల్లంపల్లి సర్పంచ్ పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు చేరిన వారికి వంశీ చంద్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు చేతులెత్తి మొక్కారు. హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని పదే పదే సార్లు కార్యకర్తలకు కోరారు. తాము గెలిచిన తర్వాత ఊట్కూర్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉట్కూరు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి విగ్నేశ్వర్ రెడ్డి బాలకృష్ణ రెడ్డి ముష్టి రవి ప్రకాష్ రెడ్డి చిన్న సూరయ్య పెద్ద సూరయ్య గౌడ్ సువర్ణ సుధాకర్ రెడ్డి ఎండి అలీ ఎండి జలాల్ పలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో విస్తృతంగా వాహన తనిఖీలు




**పాలకుర్తి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం పాలకుర్తి సిఐ ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడూరు గ్రామం చింతల్ ఏరియా,గూడూరు చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వాహనాల తనిఖీ చేశారు.తనిఖీలలో భాగంగా సరియైన వాహన పత్రాలు లేనటువంటి వాహనాలను, నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాలకుర్తి సిఐ వాహన యజమానులకు,డ్రైవర్లకు వాహన పత్రాల ఆవశ్యకత,రోడ్డు ప్రమాదాలపై తగు జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి,పాలకుర్తి ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్, ఎస్సై-2 లింగారెడ్డి, సీఆర్పీఎఫ్ సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది కుమారస్వామి, శ్రీనివాస్, సంపత్, మారయ్య పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బే ఖాతర్

- ప్రారంభానికి ముందే కాలి బూడిదైన తల్లాడ పల్లె ప్రకృతి వనం
- లక్షలాది సొమ్ము దుర్వినియోగం

**తల్లాడ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ప్రారంభానికి ముందే తల్లాడ పల్లె ప్రకృతి వనం ఖాళీ బూడిదైంది. శనివారం రాత్రి ప్రమాదవశాత్తు వనంలో గడ్డికి నిప్పు అంటుకొని ఆహుతి అయింది. గత పాలకవర్గం పట్టించుకోక పోవడం, అధికారులు కూడా చూసి చూడనట్లుగా వదిలేయటంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము బూడిద పాలు అయింది. గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనంకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేశారు. తల్లాడ మేజర్ పంచాయతీతో పాటు మంగాపురం, గాంధీనగర్ తండాల కలిపి ఈ పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించారు. కానీ తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకుండా వనంలో సౌకర్యాలు ఏర్పాట్లు నిర్లక్ష్యం చేశారు. గత ప్రభుత్వంలోని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి త్వరతగతిన పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులోకి తేవాలని పాలకవర్గాన్ని, అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ వారు పట్టించుకోకుండా నిరుపయోగంగా ఉంచటంతో గడ్డిపెరిగి అగ్నికి ఆహుతి అయింది. బూడిద అదేవిధంగా వనంలో చేసిన మొక్కలు పెరిగినప్పటికీ మంటలు ఎక్కువగా రావడంతో చెట్లన్నీ కాలిపోయాయి. దీంతో ప్రభుత్వ సొమ్ము



బూడిద పాలు కావడంతో పాలకవర్గం, అధికారుల తీరుపై ఈ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లె ప్రకృతి వనం కాలిపోతుందన్న విషయం తెలుసుకున్న ఫైర్ ఇంజన్ అధికారులు హుటా హుటీన చేరుకొని మంటలను ఆర్పేశారు. ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగులు మీరా, రవితోపాటు సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను ఆర్పేశారు. వారితో పాటు స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది, మంటలను ఆర్పటంలో సహాయం అందించారు.

# అవ్వ తాతలకు వాలంటీర్లే బిడ్డలు

- ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామాలు చెయ్యొద్దు
- టీడీపీ అధికారంలోకి వస్తే 10 వేల జీతం
- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి



**చంద్రగిరి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఎంతో మంది అవ్వతాతలకు వాలంటీర్లే బిడ్డలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని తమ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవస్థలో చెడు ఎంత ఉంటుందో మంచి కూడా అంతే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వాలంటీర్స్ ను రాజీనామా చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఒత్తిళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోసం వాలంటీర్లను బలిపశువులు చేస్తున్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ న్యాయస్థానాన్ని కోరింది. రాజీనామాలు చేయించాలి, ఉద్యోగాలు పోగొట్టాలనే ఉద్దేశం మాత్రం కాదని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. కేవలం వాలంటీర్లు ద్వారా ఓటర్లను బెదిరించో, బుజ్జగించో ఓట్లు వేయించుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్, బిఏడ్ చదివిన వాళ్లు కూడా కుటుంబానికి తోడుగా ఉండేందుకు ఐదు వేలకే విధుల్లో చేరారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాటలు విని రాజీనామా చేయవద్దని హితవు పలికారు. రూ.5 వేల జీతమైన అధికార పార్టీలో ఉన్నారు కాబట్టే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల కంటే గౌరవం దక్కుతుందన్నారు. వాళ్ల ఒత్తిళ్లకు తలొగ్గి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మరోసారి స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10 వేల జీతంతో పాటు గౌరవం ఇస్తుందని భరోసా ఇచ్చారు.దయచేసి వాలంటీర్లు రాజీనామాలు చేయవద్దని పులివర్తి కుటుంబం కోరుకుంటుందన్నారు. ఎన్నికల అధికారులు చంద్రగిరికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఆరు వేలు గుర్తించారని తెలిపిన పులివర్తి సుధారెడ్డి వాటన్నింటినీ గంపగుత్తగా తన ఖాతాలో వేసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ ఖాయం

- రంజిత్ రెడ్డిని 50వేల మెజార్టీతో గెలిపించాలి
- ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వచ్చే నెలలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుని, ఢిల్లీ పీఠం చేజిక్కించుకుంటుందని, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి సలహాదారులు వేం. నరేందర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ సమీపంలోని జి. పి. ఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం. హాజరైనారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థులు 380 స్థానాలలో మాత్రమే పోటీ చేస్తున్నారని, కానీ బిజెపి పార్టీకి 4వందల ఎంపీ స్థానాలు గెలవడం జరుగుతుందని బిజెపి ముఖ్య నాయకులు సమావేశాలలో చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. బిజెపి మాయమాటలకు ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని మండిపడ్డారు. బిజెపి పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదని స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ శాఖ లాభాల బాటలో కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతున్నాయని వెల్లడించారు. తద్వారా కాంగ్రెస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, రంజిత్ రెడ్డి ప్రజా నాయకుడని తెలిపారు. కావున ప్రజాక్షేత్రంలో ఉండే ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ప్రజలతో కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలే లేరని, బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎవరు కోరుకోవడం లేదనే విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతినిత్యం కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో నుంచి రంజిత్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఓట్లు వచ్చే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైతం అదేపనిగా ప్రజలలో ఉంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## శ్రీరాముడు సేవా స్వరూపుడు

### వర్ధమాన ప్రవచనకర్త డా.బోలుగద్దె అనిల్ కుమార్





**కర్నూలు, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** శ్రీరాముడు ధర్మస్వరూపుడే కాదు సేవా స్వరూపుడు కూడా అని, ఎవరు సేవ చేసినా పరవాలేదు సేవ ముఖ్యం అని, నిస్వార్థంతో తృణప్రాయంగా రాజ్యాన్ని వదలిన సత్సేవా స్వరూపుడు శ్రీరాముడు. ఏమీ ఆశించకుండా శ్రీరాముని సేవకు నోచుకున్న హనూమంతుడు, గుహుడు, శబరి, ఉడుత, నీలుడు, సుగ్రీవుడు, విభీషణుడు, వానరులు ఇలా ఎంతోమంది కనపడతారని వీరి కథల్లోని సారాంశం సేవకు పరాకాష్ఠగా నిలుస్తారని వర్ధమాన ప్రవచనకర్త డాక్టర్ బోలుగద్దె అనిల్ కుమార్ తన ప్రవచనంలో పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణం, కుమ్మరి వీధిలోని శ్రీరాంబోట్ల దేవస్థానం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహంలో భాగంగా నాలుగవ రోజు శ్రీమద్రామాయణం సేవా ధర్మం అనే అంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కార్పొరేటర్ నగరూరి శ్రీనివాసులు, అర్చకులు గిరిశ్ శర్మ, కృష్ణ కాంత్, మేడం సంజీవనాథ్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంకాల అటవీ ప్రాంతంలో నాటు సారా స్వాధీనం



**పోలవరం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** పోలవరం మండలం జిల్లెళ్ళ గూడెం పంచాయితీ కుంకాల అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న నాటుసారా తయారీ బట్టీలపై మెరుపు దాడులు చేసి రెండు వందల లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, వెయ్యి లీటర్ల పులియ బెట్టిన బెల్లపు వూటను ధ్వంసం చేసినట్లు పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. సారా బట్టీ నిర్వాహకుడు మెంటి రాంబాబు(25), సహాయకుడు సంసాని మురళీ కృష్ణ (36) ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నాటుసారా రవాణాకు వినియోగిస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకుని సీజ్ చేయడమైనది, అరెస్ట్ చేసిన వ్యక్తులను జంగారెడ్డిగూడెం కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.మండలంలోని నాటుసారా తయారీ,అమ్మకాలు జరపడం చట్ట వ్యతిరేకమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్: కోమటిరెడ్డి

### యాదగిరిగుట్ట లో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాలులో భువనగిరి పార్లమెంటు విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో సభాధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో విశిష్ట అతిధులు భువనగిరి పార్లమెంటు కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పుల పాలు చేసిందని కెసిఆర్ కుటుంబం మాత్రమే లక్షల కోట్లు సంపాదించుకుందని. బడుగు బలహీన వర్గాలను నిలువెత్తున ముంచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మోడీ పాలనలో పది సంవత్సరాలు దేశ ప్రజలను మోసం చేస్తూ మాయ మాటలతో కాలయాపన చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సైనికుల్లా ప్రచారం చేసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు, బూత్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొని సభను దిగ్విజయం చేశారు.

భద్రాచలానికి..

# మహా పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** శ్రీసీతారామకళ్యాణం జగత్కళ్యాణం, తెలంగాణా రాష్ట్రం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామనవమికి భక్తరామదాసు ప్రారంభించిన ఆరుబయట,చలువపందిళ్ల క్రింద జరిపి ఏర్పరిచి కళ్యాణం స్వయంగా దర్శించి తరించడంతో పాటు కళ్యాణ తలంబ్రాలు అక్షతలుగా భక్తితో స్వీకరించే ప్రపంచవ్యాప్త కోట్లాదిభక్తులకు స్వామి కైంకర్యం కోసం భక్తితో 60 రోజుల ముందు నుండీ శ్రీరామ నామంతో ధాన్యం నుండి గోటితో ఒలిచి తయారు చేసుకున్న గోటి తలంబ్రాలు భద్రాద్రికి శ్రీరామనవమికి నాలుగు రోజుల ముందు మహా పాదయాత్రగా బయలుదేరి భద్రాద్రి చేరుస్తోంది. జంగారెడ్డిగూడెంకు చెందిన శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి. 22 సంవత్సరాలు పూర్తిచేసుకుని శ్రీక్రోధినామ సంవత్సరంలో 23 వ పాదయాత్ర శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి నిర్వహణలో శనివారం జంగారెడ్డిగూడెం శ్రీసీతారామస్వామి వారి దేవాలయం వద్ద సమితి అధ్యక్షులు ముళ్లపూడి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది. మహా పాదయాత్రను శ్రీరామ ధ్వజం ఊపి ప్రముఖ వ్యాపారవేత్త చామర్తి శ్రీరాములు ప్రారంభించగా,శ్రీరామరథానికి తపన ఫౌండేషన్ ప్రతినిధి, సినీ గేయరచయిత అనంత శ్రీరాం ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ సమర్పించారు. గోటితలంబ్రాల ప్రాశస్త్యం పాదయాత్ర విశిష్టత పై అధ్యాత్మికవేత్త ధనకుమార్ ప్రవచనం అందించగా తొలుత శ్రీ సీతారామస్వామి వారికి పూజలు నిర్వహించింది. శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ముళ్ల పూడి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 150 గ్రామాల నుండి మూడు జిల్లాలు,రెండు రాష్ట్రాల భక్తులు గోటి తలంబ్రాలతో పాదయాత్రలో పాల్గొంటున్నారని 13 వ తేదీన ప్రారంభమైన మహాపాదయాత్ర నాలుగు రోజులు సాగి 16 వ తేదీ భద్రాద్రికి చేరుకుని 17 న జరిగే శ్రీరామనవమి కళ్యాణానికి తలంబ్రాలు సభక్తిపూర్వకంగా సమర్పిస్తామని,22 సంవత్సరాలు పూర్తయి 23 వ మహాపాదయాత్ర చేపట్టామని,సహకరిస్తున్న ప్రతినిధులకు,ఆతిధ్యం ఇస్తున్న దాతలలు,భక్తులకు సమితి నుండి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీరాం మాట్లాడుతూ 22 ఏళ్లుగా జరిగిన 23 వ ఏట జరుగుతున్న యాత్ర దేశానికే స్ఫూర్తని,తపన ఫౌండేషన్ ద్వారా మొబైల్ ఉచిత వైద్య సేవలు అందించే వాహనం యాత్ర వెంట ఉంటుందని శ్రీరామ అద్యత్ సేవా సమితి భాగస్వాములుగా నిలిచిన ప్రతీ ఒక్కరి జన్మ ధన్యమని అన్నారు. అనంతరం జై శ్రీరాం నామంతో పాదయాత్ర ప్రారంభమయ్యింది జై శ్రీరాం నామంతో మారుమ్రోగిన పట్టణ ప్రధాన రహదారి మారుమ్రోగింది. అశ్వారావుపేట రోడ్డులోని శ్రీవల్లీ దేవసేనా సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ కమిటీ చక్రపొంగలి,



ధద్యోజనం అల్పాహారంగా ప్యాకింగ్ తోనూ చోడు జావతో కలిపి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భద్రాద్రి వైపుగా కదిలి వెళ్లే భక్తులకు సౌకర్యాలు కల్పించారు. నాలుగు రోజులు జరిగే మహా పాదయాత్రలో వేలాదిగా దారి పొడుగునా భక్తులు కలుస్తూ నడుస్తున్నారు. దర్భగూడెంలో భూలక్ష్మి గుడి వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా రామభక్తులకు మంచినీటి వసతి,మజ్జిగ పంపిణీ ని తమ్మన సాంబ ఏర్పాటు చేశారు. జీలుగుమిల్లిలోపోలీస్ స్టేషన్ వద్ద ఎడ్లపల్లి శేషగిరిరావు నిమ్మ రసం కక్కిరాల అప్పారావు మజ్జిగని, తాటాకుల గూడెం కనకదుర్గ ఆలయం వద్ద తాటాకుల గూడెం యూత్, బజరంగ్ దళ్ యువకులచే మంచినీళ్లు, బిస్కెట్లు ను శ్రీరామ పాదయాత్ర భక్తులకు పంపిణీ చేశారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అర్హులైన నిరుద్యోగ యువతీ యువకుల కోసం సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో శారీరక సామర్థ్య పరీక్షల కొరకు పెద్దఅంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకుని సువిశాల ప్రాంగణంలో ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ తెలిపారు.

## నేడు రక్తదాన శిబిరం

### మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత



**వైరా, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** అంబేద్కర్ జయంతి సందర్భంగా వైరా మండలం గన్నవరం గ్రామంలో ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం తలసేమియా పిల్లల సహాయం కోసం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు జరుగుతుందని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 280 పైగా తలసేమియా చిన్నారులు ఉన్నారని, తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించవలసి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా యిబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని అన్నారు. రక్త దాతలు రక్త దానం చేసి, ఇతరుల ద్వారా చేపించి తలసేమియా బాధిత పిల్లలకు సహకారాన్ని అందించాలని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

## జగన్ పై దాడికి: ఈసీ సీరియస్

### విజయవాడ సి పి కు నివేదిక కోరిన రాష్ట్ర డిజిపి కార్యాలయం

### ముఖ్యమంత్రి పై దాడికి నిరసన



**విశాఖపట్నం, ఏప్రిల్13 (నిఘా న్యూస్):** విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో రాళ్ల జరిగిన నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద రాత్రి వేళలోనే నిరసన తెలియజేశారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేకనే తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కుట్ర చేసి ముఖ్యమంత్రి గారిపై రాళ్ల దాడి చేయించారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటూ గత ఐదు సంవత్సరముగా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తూ ప్రజల ఆధర అభిమానాలు పొంది మేమంతా సిద్ధమని మా అందరికీ కూడా స్ఫూర్తి నింపుతూ ఈ ఎన్నికల్లో మళ్ళీ విజయ డంకా మోగించబోతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై కూటమి నాయకులు కుట్రలు చేసి రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు . ప్రజా క్షేత్రంలో దమ్ముంటే ప్రజల ద్వారా వారి యొక్క నిజాయితీని నిరూపించుకొని గెలవలే తప్ప ఇలా భౌతికంగా ఇలా దాడి చేయడం చాలా దుర్మార్గ చర్యని ఆయన అన్నారు. నిందితులను గుర్తించి తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ , కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, కేవిఎన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు మరియు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వార్డ్ ఇన్చార్జిలు వైసిపి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన పాలన కోసం.. జనసేనకు ఓటేయండి



**తిరుపతి, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** భూమన కరుణకర్ రెడ్డి కుటుంబం గుప్పెట్లో తిరుపతికి చిక్కుకుందని తెలుగుదేశం.బిజెపి బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్యేగా,టిటిడి ఎక్స్ ఆఫిసియో మెంబర్ గా టిటిడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి,భూమన్ అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా మేయర్ అధికారాలు చెలాయిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే కరుణాకర్ రెడ్డి సోదరుడు భూమన సుబ్రమణ్యం రెడ్డి శ్వేతా డైరెక్టర్ పని చేస్తున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. తిరుపతిలోని 38,39 డివిజన్లలో ఉదయం ప్రచారం నిర్వహించగా సాయంత్రం 40,41 డివిజన్ లలో ఇంటింటి ప్రచారాన్ని ఆరణి శ్రీనివాసులు చేశారు. కపిలతీర్థం రోడ్డులో జరిగిన ప్రచారంలో బీజేపీ ఎంపి అభ్యర్థి వరప్రసాద్ పాల్గొన్నారు. టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీ పుష్పవతి యాదవ్ నేతృత్వంలో ప్రచారం జరిగింది. నాలుగు డివిజన్ లలో ప్రజలు హారతులు ఇస్తూ ఆరణి శ్రీనివాసులకు ఘన స్వాగతం పలికారు. సింగాలగుంటలోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఆరణి శ్రీనివాసలు ప్రచారం నిర్వహించారు.అధికారన్ని మొత్తం తన చేతుల్లోకి తీసుకున్న కరుణాకర్ రెడ్డి నగరంలో చేయని అక్రమం అంటూ లేదని ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి నిరంకుశ వైఖరిని ఐదేళ్ళుగా భరించిన ప్రజలు నెలరోజుల్లో తగిన బుద్ధి చెబుతారని ఆరణి శ్రీనివాసులు హెచ్చరించారు.స్వచ్ఛమైన పాలనకు తెలుగుదేశం .బిజెపి బలపరుస్తున్న జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ కు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.కాగా వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి పలువురు యువకులు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నరసింహ యాదవ్, మందలపు మోహన్ రావు, చినబాబు, సూర్యకుమారి, నిరంజన్ నాయుడు, కెవి రమణల తోపాటు బిజెపి నాయకులు జనార్ధన్ రెడ్డి, మోహన్, రుద్ర, ప్రసాద్, నాగరాజు, జనసేన నాయకురాలు వినూత, కీర్తన నేతలు చంద్రబాబు, అనంద్, చందు, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల ప్రదానం

### ఘనంగా భారత్ ఆర్ట్స్ 11వ వార్షికోత్సవం



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ 11వ వార్షికోత్సవం పురస్కరించుకొని పలువురి కళాకారులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ బుల్లితెర నటుడు భవాని శంకర్, బుల్లితెర నటి జ్యోతి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ కుమార్, గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత లయన్ రమణారావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పలువురి మూవీ కళాకారులకు నాట్య గురువులకు ఉగాది పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ శాస్త్రీయ కలలు మన వారసత్వ సంపదను వాటి పరిరక్షణకు నాట్య గురువులు, ప్రభుత్వాలు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. భారత్ ఆర్ట్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్ నిర్వాహకుడు లయన్ రామారావు కళల పట్ల ఉన్న ఆసక్తితో ఎంతో మందికి శిక్షణ ఇచ్చి గొప్ప కళాకారుల తీర్చి తీర్చిదిద్దారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మావతి స్వప్న శ్రీనివాస్ నాట్య గురువులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం



**వలిగొండ, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీపార్వతీ సమేత శ్రీపంచముఖరామలింగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం గవ్యాంత పూజలు, మహాన్యాసము, శ్రీ స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యములతో పండ్ల రసములతో శ్రీస్వామి వారికి అభిషేకం, త్రిశూల పూజ, నవగ్రహ హోమం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు అర్చక స్వాములు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. ఆదివారం శ్రీ పార్వతీ సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడును. శ్రీ పార్వతీ సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలు ఎన్ని వేషాలు వేసినా గెలవరు.. ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన ను గెలిపిస్తే తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. తిరుపతి ప్రజలను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన అభినయ్ రెడ్డిలు జలగల్లా పట్టిపీడించారని ఆయన ఆరోపించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం 42, 43 డివిజన్లలో సాయంత్రం 35, 44 డివిజన్లలో ఆరణి శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జీ ఆర్ సి మునికృష్ణం ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. తిరుపతిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చిన తండ్రి కొడుకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. అభివృద్ధి పేరిట తండ్రీ కొడుకులు దోచుకున్న సొమ్మునంత కక్కించి బాధితులకు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశం బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థినైన తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి పార్లమెంటుకు బిజెపి అభ్యర్థి అయిన వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, కోడూరు బాలసుబ్రమణ్యం. మందలపు మోహన్ రావు, ఎడిపై ప్రణీత్ టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీలు పులిగోరు మురళీ, శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్, సురా సుధాకర్ రెడ్డి, పుష్పవతి యాదవ్ ఎడిపై అలాగే యూనిట్ ఇన్ చార్జీలు మహేష్ యాదవ్, ఎస్ వి ఎం శ్రీధర్, శంకర్, జగన్నాథం, సీనియర్ మహిళ నాయకులు సింధూజ రేవతి, జయంతి, వాణి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిణి, బిజేపీ నుంచి సామంచి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఈ సారి కమల వికాసం

### తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్?చార్జి అభయ్ పాటిల్



**ఖమ్మం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ రద్దు చేసేందుకు జనం సిద్ధమయ్యారని,ఇంకా కాంగ్రెస్ పార్టీకి ప్లేయర్స్ దొరకడం లేదని, ఇక బీజేపీ గెలుపు తథ్యమని తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్?చార్జి అభయ్ పాటిల్ అన్నారు. ఖమ్మం పట్టణ శివార్లలో శనివారం జరిగిన పార్లమెంటు బూత్ సమ్మేళనానికి అభయ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఖమ్మంలో ఈ సారి కమల వికాసం ఖాయమన్న ఒక్క మాట చెప్పడానికే ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన రెండున్నర వేల మంది బూత్ కార్యకర్తల చప్పట్ల మధ్య ఆయన ప్రసంగించారు. ఇక బీజేపీ గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కమ్యూనిస్టులు మాటలకు తప్ప చేతలకు పనికిరారని, వాళ్లకు లేస్తే బీజేపీని నిందించడమే పని అన్నారు. లేకుంటే వారికి బతుకు లేదన్నారు.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో ఓడించిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ లో మాధవీలతతో పాటు ఖమ్మంలో వినోద్ రావు కూడా బీజేపీ విజేతల జాబితాలో ఉంటారని చెప్పారు. బూత్ కార్యకర్తలు తమ కోసం తాము రాజకీయాలు చేయాలని, పార్టీకి సేవ చేస్తున్నట్లు భావించకుండా కష్టపడాలని హితవు పలికారు. ఇప్పుడు కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. జనానికి ఎల్లప్పుడూ అండగా ఉంటే, ప్రజల మధ్యనే ఉంటే వారే ప్రేమతో ఆదరిస్తారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు పెట్టిన భిక్షే తన ఎంఎల్ ఏ పదవని అన్నారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రసంగిస్తూ-ప్రతి కార్యకర్త మోడీ సైనికుడిగా గట్టిగా పనిచేసి ఆయన కోరుకున్న 400 సీట్లలో ఖమ్మాన్ని చేర్చాలని కోరారు. వచ్చే 30 రోజులు ప్రతి కార్యకర్త శ్రమించి తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల ఉసురు ఆయనకు తగులుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు. ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యకర్తల సమావేశంలో మార్తినేని ధర్మారావు ఇంచార్జ్, శ్రీకాంత్ పార్లమెంట్ ప్రభారీ, కొండపల్లి శ్రీధర్ రెడ్డి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు,గల్లా సత్యనారాయణ భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు,శ్యాం రాథోడ్ కార్యదర్శి, రంగా కిరణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కూడా ప్రసంగించారు. అసెంబ్లీ కన్వీనర్లు, మోర్చాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజలు వెలేసినా... జగ్గారెడ్డికి సోయి రాలేదు

- పూటకో మాట మాట్లాడుతూ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారు
- దేశ ప్రగతి నరేంద్ర మోడితోనే సాధ్యం
- బిజెపి మతపరమైన పార్టీ కాదు
- అవినీతి రావులు జైలుకు వెళ్లాల్సిందే
- బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు



**సంగారెడ్డి, ఏప్రిల్ 13నిఘా న్యూస్):** భారత దేశ ప్రగతి ప్రధాని నరేంద్ర మోది తోనే సాధ్యమని మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎంపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం నరేంద్ర మోది పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రపంచంలో పదకొండవ స్థానం లో ఉన్న భారత దేశ ప్రగతిని ఐదవ స్థానంలో నిలిపిన మహా నాయకుడు నరేంద్ర మోది అని పేర్కొన్నారు. మూడో సారి ప్రధాని కావడం పక్క అన్నారు. వచ్చే ఐదేళ్లలో మూడవ స్థాన%శీ% నిలుపనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశ ప్రగతి లేదనీ అన్నారు.ఏక్కడ చూసిన స్కాంలే కనిపించాయని తెలిపారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వృద్దులకు ఆసరా పింఛన్లు కల్పించడం లేదని అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బుడ్డన్ ఖాన్ మాటలు తప్ప ప్రజలకు ఓరగ బెట్టింది ఏమి లేదని అన్నారు. అవినీతి రహిత పాలన బిజెపితోనే సాధ్యమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా అవినీతి లో కూరుక పోయిందని అన్నారు. ఆ పార్టీకి ఓట్లు వేస్తే మురిగి పోవడం ఖాయమని అన్నారు. దేశ%శీ% అన్ని రంగాలలో అభివృద్ధి చెందలాంటే బిజెపి అభ్యర్థులు గెలువలని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పూటకో మాట మాట్లాడు తూ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తన పుట్టుక బిజెపియే అని మరిచి మాట్లాడు తున్నారని తెలిపారు. రాజకీయ భిక్ష పెట్టిన బిజెపిపై అవాకులు చవాకులు మాట్లాడు తున్నారని అన్నారు. జగ్గారెడ్డి చేష్టలు నచ్చకనే ప్రజలు వెలి వేసినా సోయి రాలేదన్నారు.

శ్రీరాముడిపై సత్యదూరం మాటలు మాట్లాడుతు న్నారని పేర్కొన్నారు.శ్రీ రాముడు అందరికీ దేవుడు అంటూనే దేవుడిపై సేటైర్లు చేస్తున్నారని తెలిపారు. సంగారెడ్డిలో శ్రీ రాముడి వేడుకలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారో దేనికి సంకేతమో ప్రజలకు తెలుపాలని అన్నారు. నెత్తిన టోపీలు ఖర్జూర పండ్లు తిని పించడం ఎవరి కోసమో తెలుపాలని అన్నారు. మైనార్టీ సోదరులకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకం కాదని తెలిపారు. ముస్లిం మహిళలపై జరుగుతున్న అన్యా యలను తొలగించాలని మంచి ఆలోచనలు తో త్రిబుల్ తలాక్ తెచ్చి బిజెపి ప్రవేశ పెట్టిందని అన్నారు. నేడు ముస్లిం మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

భారత దేశంపై పాకిస్థాన్ పిరికిపంద చర్యలు పునుకోంటే నరేంద్ర మోది గంటలో సర్జికల్ స్త్రైక్ చేపట్టి ముష్కర ముఠాలను తరిమి వేశారని తెలిపారు. ఏ ఎన్నికలు దేశ ప్రగతి కోసం జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. సదాశివ పేట గొప్ప ఆధ్యాత్మిక కేద్రమని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. దేశంలో మళ్ళీ నరేంద్ర మోదీ ప్రభుత్వం రానున్నారని మెదక్ లో బిజెపి జెండా ఎగురడం ఖయామన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి జాతియ కౌన్సిల్ మెంబర్ కోవూరు సంగమేశ్వర్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కార్యదర్శి మాణిక్ రావ్, నాయకులు నెమలి కొండ హరీష్ అంజన్న పట్టణ నాయకులు శ్రీనివాస్ శ్రీశైలం సంతోష్ శ్రీకాంత్ వెంకటేష్ కృష్ణ గౌడ్ సారా కృష్ణ మల్లన్న అంబాదాస్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారిపై కేసు నమోదు

### విలువైన భూమి పత్రాలు నగదు స్వాధీనం




**ఏటూరు నాగారం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ భూక్య సునీత భర్త కిరణ్ కుమార్ ఇంటిపై దాడి చేశారు. ఎటువంటి ప్రభుత్వ ఆమోదిత లేకుండా గ్రామాలలో ప్రజలకు డబ్బులు ఇస్తూ అధిక వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. పక్కా సమాచారంతో సెర్చ్ వారెంట్,ఇరువురి పెద్ద మనుషుల సమక్షంలో ఆమె ఇంటిపై సోదాలు చేయగా బాండ్ పేపర్స్, ప్రామిసరీ నోట్స్,భూమి పత్రాలు, బ్యాంకు చెక్కులతోపాటు 4,57,410 రూపాయల నగదు లభించాయని ఎటువంటి ప్రభుత్వ లైసెన్సు లేకుండా అధిక వడ్డీలతో ప్రజలను మోసం చేస్తున్న సునీత, కిరణ్ కుమార్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధం

- ఈనెల 17, 18వ తేదీల్లో భద్రాచలంలో సీతారామ కళ్యాణ మహోత్సవం
- ఉత్సవ ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్



**భద్రాచలం, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** ఈనెల 17, 18వ తేదీల్లో భద్రాచలంలో జరిగే శ్రీ సీతా రామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేకం వేడుకలను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు, ప్రత్యేక వసతితో పాటు కళ్యాణ మండపం వద్ద సెక్టార్ల ఏర్పాట్లు సోమవారం సాయంత్రం వరకు పూర్తి కావాలని, విధులకు కేటాయించిన సిబ్బంది 16వ తేదీ ఉదయం 8 గంటల వరకు వారి వారి ప్రదేశాలలో సిద్ధంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు కళ్యాణ మండపానికి నేరుగా రావడానికి భక్తులకు తెలిసేలా ముఖ్యమైన ప్రదేశాలలో ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలని,అలాగే భక్తులు కళ్యాణమండపంలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన సెక్టార్లలో ప్రత్యేక అధికారులను నియమించినందున వారు ఉదయం ఎనిమిది గంటల వరకు వారికి కేటాయించిన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతి సెక్టార్కు ఇద్దరు శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, అలాగే వాహనాలు పార్కింగ్ చేయడానికి వీఐపీలకు, ప్రజలకు వేరువేరుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ ప్రదేశాలలో మంచినీరు, టాయిలెట్లు మెడికల్ కి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా పోలీసు, సమాచార శాఖ, మెడికల్ సంబంధించిన స్టాల్స్, హెల్ప్ డెస్కులు సంబంధించిన బ్యానర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎండాకాలం కావడం వల్ల భక్తులకు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని,అలాగే 25 లొకేషన్ ల నుండి నడవలేని భక్తులకు ప్రత్యేక వాలంటీర్స్ ద్వారా వీల్ చైర్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి స్నానానికి వెళ్లినప్పుడు ఎక్కువ లోతుకి వెళ్లకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా మైకుల ద్వారా సమాచారం అందిస్తూ ఉండాలని అన్నారు. ఐటీసీ, మిషన్ భగీరథ అలాగే స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తులకు సమయానుకూలంగా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపు ల ద్వారా ఓఆర్ఎస్ పాకెట్లు, మందులు సరఫరా చేయాలని అన్నారు.

గోదావరి ప్రాంతానికి వెళ్లలేని భక్తుల కోసం తాత్కాలికంగా 200 పంపులు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ఎస్సీ కి ఆదేశించారు. ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురైతే సంబంధిత మెడికల్ సిబ్బంది వైద్య పరీక్షలు చేయడానికి కళ్యాణం జరుగు ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్?ను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. భక్తులు సేద తీరడానికి ప్రత్యేకమైన కూడళ్లలో చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని, అక్కడ మంచినీరు,మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. కళ్యాణ మండపం, భక్తులు అధికంగా ఉన్న ప్రదేశాలలో ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా చెత్తను తొలగించాలని ఈవో గ్రామ పంచాయతీనీ ఆదేశించారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలంలోని భక్తులు సేద తీరే ప్రాంతాలలో, కళ్యాణం జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఉచిత తలంబ్రాలు కౌంటర్లు 60, ప్రసాదం కౌంటర్లు 19 ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సమాచారం అందించడానికి 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డీఓ దామోదర్ రావు, డీఆర్డీఓ విద్యా చందన ,ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, డీఎం హెచ్ ఓ శిరీష, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, ఎస్డీసీ సుమా, డీఏ ఓ బాబురావు, తహసీల్దార్ శ్రీనివాస్, జీపీఈఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడుకు వెళ్తున్న... హెూంగార్డ్ లకు సీపీ దిశా నిర్దేశం



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ నుండి తమిళనాడు సాధారణ ఎన్నికలు ఈ నెల 19న జరుగనున్న సందర్భంగా డ్యూటీపై వెళ్తున్న 64మంది హెూంగార్డ్ ఆఫీసర్స్కి ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల రోజున విధుల్లో అందరు తప్పని సరిగా పాటించవలసిన నిబంధ నలు గురించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలని, ఏలాంటి చెడు అలవాట్లు ఉన్న మానివేసుకోవాలని, అప్పగించిన విధులు నిబద్ధతతో పూర్తి చేసి తెలంగాణ పోలీస్, రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. విలువైన ఆభరణాలు, వస్తువులు వెంట తీసుకువెళ్ళకూడదు అని సూచించారు. మీరు అక్కడ విధుల్లో ఉన్నప్పుడు ఇంటి వద్ద కాని కుటుంబ సభ్యలకు గాని ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే ఇక్కడ ఉన్న అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తారు. మీకు కుటుంబలకు అండగా ఉంటాం అని సిబ్బందికి సీపీ భరోసా అందించారు. సముద్ర తీరం,ఎండ తీవ్రత ఎక్కువ ఉండే ప్రదేశము కావున తప్పని సరిగా ఎల్లపుడు నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మూడు జతల యూనిఫాం తీసుకెళ్లాలనీ, ముఖ్యమైన మెడిసిన్ తీసుకెళ్లండనీ, మీకు డ్యూటీ పాస్ పోర్ట్ ద్వారా ఇవ్వబడిన డ్యూటీ ప్రాంతనికి ముందు రోజే ఎన్నికల బూతు ఉన్న ప్రాంతానికి చేరుకొవాలనీ, ఆ ప్రాంతం వాతావరణాన్ని ముందుగానే గమనించి అసాంఘిక సంఘటనలు జరిగే సూచనలు ఉన్నచో అధికారులకు ముందుగానే తెలియజేయాలనీ సూచించారు. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితులో అయినా సంబందించిన అధికారులకు చెప్పకుండా వదిలి వెళ్ళకూడదనీ, డ్యూటీకి నీట యూనిఫామ్ లో సరైన సమయంలో రిపోర్ట్ చేయాలనీ, అందరితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. మీ దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్, ఫైర్ స్టేషన్ లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకొని ఉండాలనీ, వారితో సమాచార సంబంధాలను కలిగివుండాలనీ, బందోబస్త్ లోని ఒక విభాగం మొబైల్ పార్టీగా నిర్దేశించబడి ఉంటుందన్నారు. వారు తమకు ఇవ్వబడిన పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలనీ, డ్యూటీకి వెళ్తున్న సిబ్బందికి అత్యవసరమైన మెడిసన్ కిట్స్, మాస్కిటో నెట్స్, కాయిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్ర ఆర్ఐ హెూం గార్డ్స్ మలేశం, ఆర్ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేస్తే ఉపాధి పనులకు మంగళం

### వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య పిలుపు



**వలిగొండ, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మోడీ అధికారంలోకొస్తే ఉపాధి హామీ చట్టం రద్దు చేపడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. మండలంలోని పులిగిల్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించే మాట్లాడుతూ అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగార్చే పద్ధతుల్లో వ్య వరిస్తూ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధి హామీలో తీసుకు రావడం జరిగిందని కేంద్ర బడ్జెట్ లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద ఎత్తున బకాయిలు పేరుకు పోయాయని గత సంవత్సరం తో పాటు ఈ సంవత్సరం పనిచేసిన కార్మికులకు ఆరేడు వారాల బిల్లులు రాకపోవడం మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉంది అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా భువనగిరి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పనిచేసే చోట నీడ నీరు ప్రైమరీ చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు అనుమతిస్తూ 18 94 జీవోను తీసుకురావడం అని జరిగింది కానీ పని చేసే చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. కాబట్టి పంచాయతీ కార్యదర్శుల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలిచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కానీ ఎర్ర టండలో పనిచేస్తున్న కూలీలకు 150 కి మించి రావటం లేదని కరువును తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని చట్టం వచ్చినటువంటి నేటి వరకు రెగ్యులర్ గా పని చేస్తున్న కార్మికులకు కొలతలు లేకుండా 300 రూపాయల కూలిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,మండల ఉపాధ్యక్షులు వేముల అమరేందర్, మండల కమిటీ సభ్యులు బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, వేముల ముత్తయ్య, కూలీలు లక్ష్మమ్మ, నర్సింహా, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై ఎంపీటీసీ దాడి

### ఖండించిన జర్నలిస్టు సంఘాలు




**ధర్మపురి, ఏప్రిల్ 13(నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామం ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జర్నలిస్టు పై జరిగిన దాడికి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటపలుకుల వెంకట్ తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళితే నర్సింగాపూర్ గ్రామంలోని ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి గొడవ చేస్తున్నాడని సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్లి గొడవను చిత్రీకరిస్తున్న సమయంలో ఆవేశానికి లోనైనా ఎంపిటిసి సదరు రిపోర్టర్ పై మహిళా గ్రూప్ సభ్యులు,హమాలీలు చూస్తుండగానే కాలుతో తన్నుతూ మరోసారి భూ కబ్జాలపై వార్తలు రాస్తే చంపుతానని బెదిరించాడు.ఈ సంఘటనపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఎంపీటీసీపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపు ఇస్తామని జర్నలిస్టు సంఘాలు పేర్కొన్నాయి.

# బ్లాక్ లో ఐపీఎల్ టికెట్స్




- హెచ్ సీఏ, సన్ రైజర్స్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- జస్టిస్ లోథా కమిటీ సిఫార్సు లను ఐపీఎల్ కు వర్తింపజేయాలి
- క్రికెట్ అభిమానులకు నిరాశ కలిగిస్తున్న హెచ్ సీఏ నిర్ణయాలు
- మ్యాచ్ టికెట్లను కౌంటర్లను ఏర్పాటు చేయాలి
- 25వ తేదీన జరిగే మ్యాచ్ ను అడ్డుకుంటాం
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**ఉప్పల్, ఏప్రిల్ 13 (నిఘా న్యూస్):** బ్లాక్లో ఐపీఎల్ క్రికెట్ టికెట్స్ అమ్ముకుంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ), సన్ రైజర్స్ యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. హెచ్ సీఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరపాలని, జస్టిస్ లోథా కమిటీ సిఫార్సు లను ఐపీఎల్ కు కూడా వర్తింపజేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గేటు వద్ద ప్లకార్డులు చేతబూని హెచ్ సీఏ, సన్ రైజర్స్ తీరును ఖండిస్తూ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కె.ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్లు సంయుక్తంగా మాట్లాడుతూ హైదరా బాద్ క్రీడా అభిమానులకు మరోసారి నిరాశే ఎదు రైందని, హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్లకు సంబంధించిన టికెట్ల విక్ర యాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఉప్పల్ స్టేడియంలో ఈ నెల25 సన్ రైజర్స్ హైదరా బాద్- రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని, ఈ మ్యాచ్ కు సంబం ధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని, అయితే టికెట్లను పేటీఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని. దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడు పోతాయో హెచ్ సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై, చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్ల సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు. అమ్మకాలు ప్రారంభించిన కొన్ని క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయని నిర్వాహకులు చేసిన ప్రకటన పూర్తి అర్థ రహితమని, హెచ్ సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు టికెట్లను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. కాగా, ఐపీఎల్ టికెట్ల విక్రయానికి సంబంధించిన ఐపిఎల్ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ తో పాటు హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు. ఏ నగరంలో లేని విధంగా ఒక్క హైదరాబాద్ లోనే ఇలాంటి పరిస్థితి ఉందని, ఐపీఎల్ కు ఆతిథ్యం ఇస్తున్న ఇతర వేదికల్లో టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కనిపి స్తుందని వారు అన్నారు. హైదరాబాద్ లో ఏ మ్యాచ్ జరిగినా టికెట్లను బ్లాక్లో అమ్ముకోవడం కార్పొరేట్ వ్యాపారంగా మారిందని, ఎన్ని పాలక కమిటీలు మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రాలేదని వారు ధ్వజమెత్తారు. టికెట్లను బ్లాక్లో ప్రైవేట్ వ్యక్తు లు అమ్ముకుంటున్నారని బోర్డ్ అధికారులు ప్రకటనలు ఇస్తున్నారని, ఒకవేళ టికెట్ల విక్రయాల్లో బోర్డ్ పాత్ర లేదని, పెద్ద ఎత్తున అక్రమాలు జరగలేదని, హెచ్సీఏ కు సంబంధం లేదని బోర్డ్ అధికార యంత్రాంగం చెప్పగలదా అని వారు ప్రశ్నించారు.

హెచ్ సీఏ బోర్డ్, సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్ట పోవాల్సిన అవసరం ఏమున్నదని, తక్షణమే బోర్డ్ టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్లో పొందు పరచాలని, జవాబు దారీతనంగా ఉండాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వ్యాపారంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర నేతలు గిరి బాబు కళ్యాణ్ శ్రీకాంత్ అజీమ్,అనీల్, సమీర్, నదీమ్ ఇంతియాజ్, వంశీ, అరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com